తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం | సూర్యాపేట | యాద్రాద్రి భువనగిరి
ఆదివారం
13 సెప్టెంబర్ 2026
పేజీలు : 8
Follow :

# కాలువ పారుతున్నా... ఆయకట్టు ఎండుతున్నా!

10 మీటర్ల దూరంలో నీళ్లున్నా తుంగతుర్తి చెరువు ఎండిపోవడంపై రైతాంగ తీవ్ర ఆగ్రహం

పెద్దవూర సెప్టెంబర్ 12 (జనంసాక్షి) రిపోర్టర్ హరీష్ నాగార్జున సాగర్ నియోజకవర్గ పరిధిలోని పెద్దవూర మండలం పుల్యతండా వద్ద ప్రారంభమై చలకుర్తి, పూలగూడెం, రామన్నగూడెం మీదుగా ప్రవహిస్తున్న తుంగతుర్తి లో - లో-లెవెల్ కాలువ నిండుగా ప్రవహిస్తున్నప్పటికీ, దానికి కేవలం 10 మీటర్ల దూరంలో ఉన్న తుంగతుర్తి చెరువు మాత్రం నీళ్లు లేక పూర్తి స్థాయిలో ఎండిపోయింది. కంటిముందే నీళ్లు పారుతున్నా చెరువును నింపలేక సాగునీరు, తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానిక రైతులు కన్నీటిపర్యంతమవుతున్నారు. ఈ తీవ్ర సమస్యపై తుంగతుర్తి గ్రామానికి చెందిన రైతులు అధికారుల, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా నిరసించారు.

**రైతుల డిమాండ్లు:**

**1. పంటలు ఎండిపోయి... బోర్లు అడుగంటి!**

తుంగతుర్తి గుండా ప్రవహిస్తున్న లో-లెవెల్ కాలువ లోకి ఇతర ప్రాంతాల చెరువులను నింపడానికి నీటి పారుదల శాఖ నీటిని వదిలింది. కానీ, కాలువ ప్రవాహానికి కేవలం 10 మీటర్ల దూరంలో ఉన్న తుంగతుర్తి చెరువుకు మాత్రం నీళ్లు వదలకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. చెరువు ఎండిపోవడంతో చుట్టుపక్కల భూగర్భ జలాలు పడిపోయి, బోర్లు పూర్తిగా అడుగంటిపోయాయి. దాంతో ఆయకట్టు కింద సాగు చేసిన పంటలు కళ్లముందే ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**2. అధికారుల నిర్లక్ష్యం ? 10 రోజులుగా కాలువ పారుతున్నా స్పందన శూన్యం**

గత 10 రోజులుగా కాలువ ద్వారా నీరు ప్రవహిస్తున్నప్పటికీ సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు, పెద్దవూర ఎంఆర్ఓ (ఓఖీూ), స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం దారుణమని రైతులు మండిపడ్డారు. అధికారుల బాధ్యతారాహిత్యం వల్లే చెరువుకు నీళ్లు రావడం లేదని, సమస్యపై వినతులు ఇచ్చినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

**3. మూగజీవాల రోదన ? పెరిగిన వెటర్నరీ ఖర్చులు**

చెరువులో నీళ్లు లేకపోవడంతో గ్రామంలోని పశువులకు, మూగజీవాలకు తాగడానికి బొట్టు నీరు కూడా దొరకడం లేదు. నీళ్లు లేని కారణంగా పశువులను బయటకు మేతకు వదలకుండా ఇళ్ల వద్దనే కట్టేసి మేపాల్సి వస్తోందని రైతులు తెలిపారు. నిరంతరం కట్టేసి ఉంచడం వల్ల పశువులకు మోకాళ్ల నొప్పులు, ఇతర అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, వాటిని ఆస్పత్రులకు, వెటర్నరీ డాక్టర్ వద్దకు తీసుకెళ్లడానికి అదనంగా రవాణా, వైద్య ఖర్చులు భరించలేక ఆర్థికంగా నష్టపోతున్నామని వాపోయారు.

**4. 500 ఎకరాల ఆయకట్టు ఎడారిగా మారే ప్రమాదం**

తుంగతుర్తి చెరువు కింద సుమారు 500 ఎకరాల వ్యవసాయ భూములు సాగవుతున్నాయి. చెరువు నిండితే తప్ప ఈ ఆయకట్టు రైతులకు, గ్రామానికి విముక్తి లభించదు. తక్షణమే నీటిని విడుదల చేయకపోతే పంటలు పూర్తిగా నాశనమై, రైతులకు తాగడానికి కూడా నీళ్లు దొరకని పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.

**5. కాలువ నుండి లిఫ్ట్ శాంక్షన్ చేయాలి ? రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది!**

"ప్రభుత్వం మరియు అధికారులు గుర్తుంచుకోవాలి... రైతు పండించే పంట వల్లే మీకు జీతాలు, సమాజానికి తిండి దొరుకుతున్నాయి. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది" అని రైతులు హితవు పలికారు.




తక్షణమే తుంగతుర్తి చెరువుకు నీళ్లు విడుదల చేయాలని, కాలువ నుండి చెరువుకు నీటిని మళ్లించడానికి శాశ్వతంగా ఒక 'లిఫ్ట్' (ఒతిటబి) మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. పాల్గొన్నవారు: తుంగతుర్తి గ్రామ రైతులు, ఆయకట్టు దారులు మరియు గ్రామస్తులు.

## జనంసాక్షి కథనానికి స్పందన

**ఆర్టిస్టుతో కనగల్లు అక్షరాలువ్రాయించిన అధికారులు..**

**కనగల్లు, సెప్టెంబర్ 12 (జనంసాక్షి)**



మండల పరిషత్ కార్యాలయం కనగల్లు అని పెద్ద పెద్ద అక్షరాలతో కార్యాలయం ముందు ఉండగా అందులో నుంచి కగ అక్షరాలు ఊడిపోయి న ల్లు మిగిలిపోయాయి అనే కథనం జనం సాక్షి పత్రిక లో శుక్రవారం ప్రచురితం కావడంతో ఎంపీడీవో కార్యాలయం అధికారులు స్పందించి ఆర్టిస్టును పిలిచి అక్షరాలను వ్రాయించారు. ఆర్టిస్ట్ రాసిన అక్షరాలకు స్టీల్ అక్షరాలకు మధ్య తేడా కారణంగా పేరు అద్భుతంగా కనిపించడం లేదని కార్యాలయముకు వచ్చే ప్రజలు అక్షరాలకు అయ్యే ఖర్చు అధికారులు భరించలేక వ్రాయిస్తున్నార నిగుసగుసలాడుతున్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలి

## జిల్లా ఎస్పీ కె.నరసింహ

సూర్యాపేట (జనంసాక్షి):

సూర్యాపేట జిల్లా ప్రజలు గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎస్పీ కె.నరసింహ శనివారం ఒక ప్రకటనలో అన్నారు. ఎల్ నినో ప్రభావం ఉన్నందున నీటి వనరులను కాపాడుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేయడం, చిన్న విగ్రహాలను పెట్టడం ద్వారా నీటి కాలుష్యాన్ని అరికట్టవచ్చని, పర్యావరణాన్ని కాపాడవచ్చునని సూచించారు. మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని, తద్వారా మన సంప్రదాయాన్ని కాపాడటంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాలు నీటిలో కరిగిపోకపోవడంతో నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని అన్నారు. ప్రస్తుతం ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం, నీటి లభ్యతపై ప్రభావం ఉందన్నారు. గణేష్ ఉత్సవ కమిటీలు వీలైనంత వరకు మట్టి గణపతి విగ్రహాలను ప్రోత్సహించి, పర్యావరణహితమైన పద్ధతుల్లో ఉత్సవాలను నిర్వహించాలని, నిమజ్జన సమయంలో నీటి వనరుల పరిశుభ్రతను కాపాడాలని కోరారు. మట్టి గణపతిని పూజిద్దాం, పర్యావరణాన్ని పరిరక్షిద్దాం,మన నీటి వనరులను కాపాడుకుందాం అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ పాటించి, భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకు సహకరించాలని కోరారు.

## గణేష్ ఉత్సవాల నిర్వహణపై శాంతి కమిటీ సమావేశం

**ఆత్మకూర్ (ఎం), సెప్టెంబర్ (12) జనంసాక్షి**



గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు శుక్రవారం ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌లో స్థానిక ఎస్ఐ లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ నిర్వహణ సమన్వయ సమావేశం (పీస్ కమిటీ మీటింగ్) నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల సమయంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, నిబంధనలపై చర్చించారు. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలని సూచించారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి ఇ.ఎల్.వి.భాస్కర్

**ఈ నెల 19న లక్కారం వి.వి.ఆర్ గార్డెన్ లో 'మెగా జాబ్ మేళా'**

**చౌటుప్పల్ సెప్టెంబర్ 12(జనం సాక్షి)**



నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఛైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ అన్నారు. శనివారం అయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ మండల పరిధిలోని లక్కారం లోని వివిఆర్ గార్డెన్స్ లో ఇఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19న "మెగా జాబ్ మేళా" నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు ఈ మేళా జరుగుతుందన్నారు. ఈ జాబ్ మేళాకు 70కి పైగా ప్రముఖ కంపెనీలు హాజరై అభ్యర్థులకు నేరుగా ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేయనున్నాయని తెలిపారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ, బీటెక్, ఫార్మసీ వంటి ఏ విద్యార్హత కలిగిన యువత హాజరు కావాలని కోరారు. అభ్యర్థులకు ప్రవేశం పూర్తిగా ఉచితమని, ఆసక్తి ఉన్నవారు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 95508 43338 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.




## లోక్ అదాలత్‌లో 1,471 కేసుల పరిష్కారం

**రాజీ పడితే ఇద్దరూ గెలిచినట్టే : సీనియర్ సివిల్ జడ్జి కె.అనిత**

**పి.ఏ.పల్లి,సెప్టెంబర్ 12 (జనంసాక్షి):**

లోక్ అదాలత్‌లో కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవడం ద్వారా ఇరువర్గాలకు న్యాయం జరగడంతో పాటు సమయం, డబ్బు ఆదా అవుతాయని దేవరకొండ సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ కె.అనిత అన్నారు. శనివారం దేవరకొండ కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా కె.అనిత మాట్లాడుతూ.. లోక్ అదాలత్‌లో ఇరువర్గాల అంగీకారంతో కేసులు పరిష్కారం అవుతాయని, అందువల్ల రాజీకి వచ్చిన ఇరుపక్షాలు గెలిచినట్లేనని అన్నారు. చిన్నచిన్న వివాదాలను కోర్టుల చుట్టూ తిరగకుండా సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సూచించారు. జూనియర్ సివిల్ జడ్జి కె.వి.ఎస్. హరీష్ బాబు,అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి.స్నేహ,సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టుల పరిధిలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో మొత్తం 1,471 కేసులు పరిష్కారమయ్యాయి. వీటిలో క్రిమినల్ కేసులు 89, సివిల్ కేసులు 10, డీవీసీ 1,ఎన్ఐ యాక్ట్ 1, సీసీ అడ్మిషన్స్ 64, బ్యాంకు పీఎల్‌సీ 36, పెట్టీ కేసులు 1,270 ఉన్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భార్యాభర్తలు, అన్నదమ్ములు తదితరుల మధ్య ఏర్పడే చిన్నచిన్న వివాదాలను క్షణికావేశంతో పెంచుకోకుండా రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజల్లో లోక్ అదాలత్‌పై న్యాయవాదులు, పోలీసులు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

# సీతారాం ఏచూరి పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**
సీపీఎం పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు సీతారాం ఏచూరి రెండవ వర్ధంతి సందర్భంగా సీపీఎం వాణిజ్య భవన్ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్‌లో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు మాట్లాడుతూ సీతారాం ఏచూరి జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు.సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుంచే ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారని, విద్యార్థుల సమస్యలపై పోరాడుతూ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో జాతీయ స్థాయికి ఎదిగారని తెలిపారు. దేశంలో ఎమర్జెన్సీ విధించిన సమయంలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం ఆయన ధైర్యంగా పోరాడారని అన్నారు.ప్రజాస్వామ్యాన్ని, లౌకికవాదాన్ని, రాజ్యాంగ విలువలను పరిరక్షించడంలో సీతారాం ఏచూరి కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో ప్రత్యామ్నాయ విధానాల కోసం నిరంతరం కృషి చేశారని, వివిధ ప్రజాతంత్ర, లౌకిక పార్టీలను ఐక్యం చేయడంలో, సంకీర్ణ ప్రభుత్వాల ఏర్పాటుకు అవసరమైన రాజకీయ సమన్వయంలో ఆయన కీలకంగా వ్యవహరించారని తెలిపారు.పార్లమెంటులో చేసిన ప్రసంగాలు దేశ ప్రజల సమస్యలకు ప్రతిధ్వనిగా నిలిచాయని పేర్కొన్నారు.అంతర్జాతీయ స్థాయిలో కూడా వామపక్ష, ప్రజాతంత్ర ఉద్యమాల బలోపేతానికి సీతారాం ఏచూరి కృషి చేశారని తెలిపారు.ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. సిపిఎం వాణిజ్య భవన్ శాఖ కార్యదర్శి బొమ్మిడి లక్ష్మీనారాయణ



అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందాడి డేవిడ్ కుమార్,సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏఐటియుసి జిల్లా నాయకులు శ్యామల అశోక్, పెద్దగట్టు దేవాలయ మాజీ చైర్మన్ కోడి సైదులు యాదవ్, పార్టీ సభ్యులు త్రివేణి, చిత్రం భద్రమ్మ, సురేష్, ఆసిఫ్, మంగమ్మ, రాములు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ లోక్ అదాలత్ లో 1576 కేసుల పరిష్కారం

**రామన్నపేట కోర్టుల పరిధిలో జాతీయ లోక్ అదాలత్ విజయవంతం**

**రామన్నపేట, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):**
జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఇరుపక్షాల పరస్పర అంగీకారంతో కోర్టు చుట్టూ తిరిగే పని లేకుండా తక్కువ సమయంలో కేసులు త్వరగా పరిష్కరించబడతాయని మండల న్యాయ సేవ కమిటీ, రామన్నపేట చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి జి. సబిత అన్నారు. రామన్నపేట కోర్టుల పరిధిలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ జడ్జి కోర్టులలో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సీనియర్ సివిల్ జడ్జి జి. సబిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు రామన్నపేట కోర్టుల పరిధిలో వివిధ రకాల కేసులు1576 పరిష్కారమయ్యాయని సివిల్ జడ్జి జి. సవిత తెలిపారు. క్రిమినల్ కేసులు 77, సివిల్ కేసులు 03, బ్యాంకు ప్రీ-లిటిగేషన్ కేసులు 06, వాటికి సంబంధించిన మొత్తం రూ.1,09,870, ఈ-పెట్టి కేసులు 735, వాటికి సంబంధించిన మొత్తం రూ.7,350, అలాగే డిడి కేసులు 755, మొత్తం 1,576 కేసులు పరిష్కరించబడినవని తెలిపారు. లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం ద్వారా కక్షిదారులకు సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు, పరస్పర అంగీకారంతో వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించినదని, న్యాయ సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన లోక్ అదాలత్ ద్వారా ప్రజలకు సత్వర, సులభ మరియు ఉచిత న్యాయ సహాయం అందించడంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించబడినట్టు తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు అధికారులు, బ్యాంకు అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొని కేసుల పరిష్కారానికి సహకరించారు.



## కేజీబీవీలో పోషకాహార అవగాహన సదస్సు

**సూర్యాపేట (జనంసాక్షి):**
చివ్వెంల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారత కేంద్రం వారి ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో పథకంలో భాగంగా పోషకాహారంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు అనూష, రవితేజ మాట్లాడుతూ విద్యార్థినులకు చదువుతో పాటు శారీరక, మానసిక దృఢత్వం అవసరమని, అందుకు సమతుల్య పోషకాహారం తీసుకోవాలని సూచించారు.కౌమార దశలో రక్తహీనత బారిన పడకుండా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలను నిత్యం ఆహారంలో భాగం చేసుకోవాలని వివరించారు.బాలికల సంపూర్ణ వికాసానికి, ఉజ్వల భవిష్యత్తుకు పౌష్టికాహారం ఎంతో కీలకమని పేర్కొన్నారు.మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా కో ఆర్డినేటర్ చైతన్య మాట్లాడుతూ ప్రభుత్వం బాలికల సంరక్షణ, విద్య, ఆరోగ్యం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, విద్యార్థినులు వీటిపై అవగాహన పెంచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరం వారు విద్యార్థినులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారిణి, జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ రేవతి, సిబ్బంది వినోద్,ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## బీసీ కులగణన చేపట్టకపోతే బీజేపీని గద్దె దించేందుకు బీసీలు ఐక్యం కావాలి

**- బీసి నేత ధనుంజయ నాయుడు**

**హుజూర్‌నగర్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):**



దేశంలో జరుగుతున్న జనగనలో ఎస్సీ, ఎస్టీలతో పాటు బీసీ కులగణన కూడా చేర్చాలని, లేకుంటే బీజేపీని గద్దె దించేందుకు బీసీలు ఐక్యం కావాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు పిలుపునిచ్చారు. శనివారం హుజూర్‌నగర్ బీసీ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కులగణన దేశానికే ఆదర్శంగా నిలిచిందని, రాష్ట్ర జనాభాలో బీసీలు 56% ఉన్నట్లు తేలిందని అన్నారు. అసెంబ్లీ తీర్మానం ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించేందుకు కేంద్రం సహకరించి, రిజర్వేషన్ బిల్లును షెడ్యూల్-9లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీల మాదిరిగానే ఓబీసీలకు రాజ్యాంగ రక్షణ కల్పించాలన్నారు. కేంద్రం విడుదల చేసిన 40 ప్రశ్నల గెజిట్‌ను రద్దు చేసి, అఖిలపక్ష, బీసీ సంఘాల నాయకులతో సమావేశమై జనగణన ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, కొమ్రరాజు వెంకట్, జక్కుల రమేష్, జక్కుల రమణ పాల్గొన్నారు.



## ఘనంగా వాసవి వనిత క్లబ్ అధ్యక్షుడు మిరెల్లి సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు

**హాలియా సెప్టెంబర్ 12 జనంసాక్షి :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడుమిరెల్లిసతీష్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని. హ లియా వాసవి వనిత క్లబ్బు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు అనంతరం వివిధ రకాల ఆటలాడి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమం లో వనిత క్లబ్ అధ్యక్షురాలు నిర్మల దేవి వెంకటేశం నీల ఉషారాణి నీ లా పద్మ వాసవి క్లబ్ అధ్యక్షుడు శేఖర్ మహేషు కొండూరు శోభన్ బాబు గట్టు రాము తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం

**హుజూర్ నగర్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):**
లోక్ అదాలత్ లో కేసులను రాజీ చేసుకోవడం మూలంగా సత్వర న్యాయం లభించినట్లు అవుతుందని సీనియర్ సివిల్ జడ్జి నక్కా శ్యాంసుందర్ అన్నారు. శనివారం స్థానిక కోర్టు ప్రాంగణంలో జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో ఆయన కక్షిదారులను ఉద్దేశించి మాట్లాడారు. ఇరుపక్షాల విజయం, కోర్టు ఫీజు తిరిగి పొందడం, రాజీ అవార్డు పొందడం లాంటి ఎన్నో ప్రయోజనాలు లోక్ అదాలత్ వల్ల లభిస్తుందన్నారు. చెక్కు బౌన్స్ కేసులకు సంబంధించి నవంబర్ నెలలో ప్రత్యేక లోక్ అదాలత్ ను నిర్వహించనున్నట్లు న్యాయమూర్తి తెలిపారు. దక్షిణ భారతదేశం కంటే ఉత్తర భారత దేశంలో లోక్ అదాలత్ లకు విశేష స్పందన లభిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్ మాట్లాడుతూ తరచుగా జరుగుతున్న లోక్ అదాలత్ లను ఉపయోగించుకొని తమ కేసులను రాజీ చేసుకుని ప్రశాంత జీవనం గడపాలని ఆమె కక్షిదారులను కోరారు. లోక్ అదాలత్ 378 క్రిమినల్ కేసులు, 16 సివిల్ కేసులు రాజీ అయ్యాయి. వివిధ నేరాలను అంగీకరించిన కక్షిదారులకు 50,000 రూపాయలను జరిమానాగా న్యాయమూర్తులు విధించగా కక్షిదారులు జరిమానాలను చెల్లించారు. వివిధ బ్యాంకులకు చెల్లించవలసిన బకాయిల బాపతు 4,60,000 రూపాయిలను కక్షిదారులు ఆయా బ్యాంకులకు చెల్లించారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు పాలేటి శ్రీనివాసరావు, గుగులోతు వెంకటేష్ నాయక్, రామినేని వెంకటేష్, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, నాగేష్ రాథోడ్, కుక్కడపు సైదులు, బుడిగ నరేష్, సైదా హుస్సేన్, అజ్మీర చందు, పిడమర్తి చంద్రయ్య, శ్రీను నాయక్, వివిధ బ్యాంకుల అధికారులు, న్యాయ, పోలీస్ శాఖల సిబ్బంది, న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది అనిత, సుశీల, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.





## లోక్ అదాలత్‌తో పేద, బలహీన వర్గాలకు సత్వర న్యాయం

**జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, మొహమ్మద్ గౌస్ పాషా**

**తుంగతుర్తి, సెప్టెంబర్ 12,(జనం సాక్షి)**
పేద బడుగు బలహీన వర్గాలకు లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం అందుతుందని జూనియర్ సివిల్ జడ్జి ఎండి గౌస్ పాషా పేర్కొన్నారు. శనివారం తుంగతుర్తి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కక్షిదారులను ఉద్దేశించి జడ్జి మాట్లాడుతూ.. పేదలు, బలహీన వర్గాలకు న్యాయం అందించడంతో పాటు, ఎలాంటి అధిక ఖర్చులు లేకుండా వివాదాలను రాజీ మార్గంలో పరిష్కరించి సమాజంలో శాంతి, సామరస్యాన్ని నెలకొల్పడమే లోక్ అదాలత్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు రాజీమార్గమే రాజ మార్గమని అన్నారు దీనివల్ల ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 39-ఏ స్ఫూర్తితో న్యాయం అందరికీ సమానంగా అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో లోక్ అదాలత్ వ్యవస్థను ప్రవేశపెట్టినట్టు తెలిపారు. 1985లో లోక్ అదాలత్ వ్యవస్థకు ప్రాధాన్యం ఏర్పడిందని పేర్కొన్నారు.క్షణికావేశంలో చిన్నచిన్న వివాదాలు పెద్ద సమస్యలుగా మారి సొంత అన్నదమ్ములు సైతం ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. కొట్టుకోవడం, గాయపరచుకోవడం, హత్యలకు దారితీసే ఘటనలు చోటుచేసుకోకుండా వివాదాలను ప్రారంభ దశలోనే సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు.కక్షిదారులు సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతూ తమ విలువైన సమయం, ధనం వృథా చేసుకోకుండా, పరస్పర అంగీకారంతో వివాదాలకు పరిష్కారం పొందేందుకు లోక్ అదాలత్ ఒక మంచి వేదిక అని తెలిపారు. ఇరుపక్షాల సమ్మతితో కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవడం ద్వారా కుటుంబాలు, వ్యక్తుల మధ్య నెలకొన్న విభేదాలకు ముగింపు పలకవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ. జ్ఞానసుందర్, జనరల్ సెక్రటరీ కె. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎస్కే వజీర్, బి. వేణురాజ్ ప్రతాప్, బి. సతీష్, వి. నాగారాజు, ఒర్సు రాజు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఓటరును జాబితాలో చేర్చాలి

## ఎస్ఐఆర్ ప్రత్యేక కాంపెయిన్ ను పరిశీలించిన అదనపు కలెక్టర్ హరిసింగ్

**నూతనకల్ సెప్టెంబర్ 12(జనంసాక్షి)**
ఎస్ఐఆర్ 2026 ప్రత్యేక కాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ,ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి బి.హరిసింగ్ శనివారం మండలం లో పర్యటించారు.ఈ సందర్భంగా మండలంలోని166 నుండి171 నెంబర్లు గల పోలింగ్ కేంద్రాలను వారు సందర్శించి పరిశీలించారు. ఎస్ఐఆర్ 2026 ప్రక్రియలో భాగంగా ఓటర్లకు జారీ చేసిన నోటీసుల పరిష్కారం ఫారం?6, ఫారం?7, ఫారం?8 స్వీకరణ,పరిశీలన నమోదు ప్రక్రియను పరిశీలించారు.పెండింగ్‌లో ఉన్న నోటీసుల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేసి,నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అర్హత కలిగిన ప్రతి ఓటరును ఓటర్ల జాబితాలో చేర్చడంతో పాటు మార్పులు,తొలగింపులు మరియు సవరణలకు సంబంధించిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఎస్ఐఆర్?2026 ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా పారదర్శకంగా నిబంధనల మేరకు పనులను పూర్తి చేయాలని ప్రత్యేక ప్రచార దినాలను సద్వినియోగం చేసుకొని పెండింగ్ దరఖాస్తులు నోటీసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి శ్రీనివాసరావు,రెవెన్యూ అధికారులు, జిపిఓలు, బిఎల్ఓలు పాల్గొన్నారు.





## పెరల్ ఇన్ఫినిటీ పాఠశాలలో ఘనంగా ముందస్తు వినాయక చవితి వేడుకలు

**హుజూర్‌నగర్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :**
పట్టణంలోని పెరల్ ఇన్ఫినిటీ పాఠశాలలో ముందస్తు వినాయక చవితి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణంలో వినాయకుని విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో భక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. పాఠశాల యాజమాన్యం డి.సి.ప్రకాష్, ప్రిన్సిపల్ కె.ఏ.జోమీ, వైస్ ప్రిన్సిపల్ అజయ్ విద్యార్థులకు వినాయక చవితి ప్రాముఖ్యతను వివరించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలనే వాడాలని, రసాయన రంగులకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిచ్చయ్య మృతి గ్రామానికి తీరని లోటు

**నూతనకల్ సెప్టెంబర్ 12(జనంసాక్షి)**
నూతనకల్ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వంట మాస్టర్,గ్రామ ప్రజల అందరి సుపరిచితుడు పూసపాటి పిచ్చయ్య అకాల మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి ఆయన ఆర్జీవ దేహానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట మల్లారెడ్డి, ఏఎంసి చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, నాగం సుధాకర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పిచ్చయ్య కుటుంబ సభ్యులను వారు ఓదార్చి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహేశ్వరం చంద్రకళ గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డుపల్లి అంజయ్య కాంగ్రెస్ నాయకులు బండపల్లి సాగర్, కళ్ళెం కృష్ణా రెడ్డి, జహంగీర్, చురకంటి చంద్రారెడ్డి,దేవి రెడ్డి నర్సిరెడ్డి, భూరెడ్డి సంజీవరెడ్డి, ఇమ్మరెడ్డి మల్లారెడ్డి, జటంగి గణేష్,ఇమ్మరెడ్డి మహేష్ రెడ్డి,మేడిపల్లి అశోక్, మద్దెల సురేందర్,పగిళ్ళ అశోక్, బండపల్లి చందు,నెల్లుట్ల మహేష్, బండపల్లి మహేష్,బయ్య గణేష్, విఠల్ రెడ్డి, ఉప్పుల సతీష్ తదితరులు నివాళులు అర్పించారు.

## అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### ఏడో వార్డు కౌన్సిలర్ వాస జ్యోతి శేఖర్

**నేరేడుచర్ల సెప్టెంబర్ 12( జనంసాక్షి):**
మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం?1, 2 అంగన్వాడీ కేంద్రాలలో గురువారం ఏఎల్ఎంసీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపాలిటీ ఏడవ వార్డు కౌన్సిలర్ వాస జ్యోతి శేఖర్ హాజరై ఆమె మాట్లాడుతూ పిల్లలు,గర్భిణీలు, బాలింతలు ప్రతిరోజు పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు.మంచి ఆహారం తీసుకోవడం వల్ల తల్లి,శిశువు ఆరోగ్యంగా ఉంటారని, పుట్టిన పిల్లలకు సమయానికి టీకాలు వేయించాలని తల్లులకు సూచించారు.అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అంగన్వాడీ కేంద్రాల్లో మాత్రమే మంచి పోషక విలువలతో కూడిన బాలామృతం అందిస్తున్నారని,అలాగే బరువు తక్కువగా ఉన్న పిల్లల కోసం ప్రభుత్వం ప్రత్యేక పోషకాహారం అందిస్తోందని.బాలింతలు ప్రతిరోజూ ఆరోగ్య లక్ష్మి కార్యక్రమానికి హాజరుకావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి అంగన్వాడీ టీచర్ శాంతి,బిఎల్వోలు ,గ్రామస్థులు, గర్భిణీలు,బాలింతలు పాల్గొన్నారు.



## వ్యాసరచన పోటీలో తేజ విద్యార్థుల ప్రతిభ

**కోదాడ,( జనం సాక్షి):**
దేశ వ్యాప్తంగా టాటా కంపెనీ వారు పాఠశాల విద్యార్థులకు " భారత దేశ అభివృద్ధి " మీద అవగాహన కల్పించడం కోసం వ్యాసరచన పోటీలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తుంది. ఈ సంవత్సరం "భారత దేశం 2047 వరకు అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి నీవు చేయగలిగే ఐదు అంశాలు" అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ రోజు పాఠశాలలో జరిగిన ఈ పోటీల్లో కొమరబండ తేజ విద్యాలయ విద్యార్థులు ఆరుగురు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలను సాధించారు. వీరు డిసెంబర్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. 10వ తరగతికి చెందిన గాయం రేఖశ్రీ, పిడమర్తి ఎల్సా ఇజ్రాయేల్ 9వ తరగతికి చెందిన ఎసిరెడ్డి భాగ్యశ్రీ , 8వ తరగతికి చెందిన ఓరుగంటి అనంత లక్ష్మి,పిడమర్తి ప్రశస్థ్య , 7వ తరగతికి చెందిన మామిడి సాయి శ్రీపాద వల్లభ ముఖ్య అతిథి డాక్టర్ నంద కిషోర్ చేతుల మీదుగా పతకాలు అందుకున్నారు విద్యార్థులను ప్రిన్సిపాల్ రమాదేవి, డైరెక్టర్ సోమిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ జూలీ ఫెర్నాండెజ్ అభినందించారు.



# జానపద రారాజు 'లంబడోళ్ల గద్దర్'..

- ఆరుగురు ముఖ్యమంత్రుల మెప్పు పొందిన అరుదైన కళాకారుడు
- మూడు నంది అవార్డులు, రెండు గౌరవ డాక్టరేట్లతో భిక్షు నాయక్
- పదవులు వద్దని.. ప్రజా చైతన్యమే మిన్నగా

మంగ్లీని పరిచయం చేసిన మార్గదర్శి

**చౌటుప్పల్ సెప్టెంబర్ 12(జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లాలోని నందనం, బొల్లెపల్లి తండ్లకుంట తండాలో ఓ సాదాసీదా కుటుంబంలో జన్మించారు.భిక్షు నాయక్. చిన్నతనం నుంచే ఆయన రక్తంలో జానపదం, గొంతులో బంజారా మట్టి వాసన నిండి ఉండేవి. తండా వీధుల్లో ఊపిరి పోసుకున్న ఆయన పాట, క్రమక్రమంగా ఊళ్లు, జిల్లాలు దాటి తెలంగాణ సరిహద్దులను దాటింది. భువనగిరి, నందనం, సూరేపల్లి తండాల నుంచి ప్రారంభమైన ఆయన కళా ప్రస్థానం, ఏకంగా 16 అంతర్జాతీయ వేదికలపైకి చేరి గ్లోబల్ స్థాయిలో జానపద కీర్తిపతాకాన్ని ఎగరేసేలా చేసింది.
తెలంగాణ ఉద్యమంలో, భిక్షు నాయక్ తన గొంతును ఉద్యమానికి అంకితం చేశారు. వరుసగా 14 ఏళ్ల పాటు ఊరూరా తిరుగుతూ తన పాటలతో ప్రజల్లో చైతన్య కిరణాలు నింపారు. ఆయన ఆట, పాట ఉద్యమానికి కొత్త ఊపిరి పోశాయి. నాటి ఉద్యమ నాయకుడు కేసీఆర్ చేతుల మీదుగా 'బంగారు కడియం' సత్కారం పొందరు.ఆరుగురు ముఖ్యమంత్రుల సమక్షంలో తమ కళను ప్రదర్శించి అరుదైన కళాకారుడిగా నిలిచారు. మూడు నంది అవార్డులు, రెండు గౌరవ డాక్టరేట్లను సొంతం చేసుకుని 'లంబడోళ్ల గద్దర్'గా, 'కళాసమ్రాట్'గా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించారు. ఆయన ప్రయాణం కేవలం సొంత కీర్తికే పరిమితం కాలేదు. తనలాగే ఎందరో పేద కళాకారులు వెలుగులోకి రావాలని తపించారు. సొంతంగా రికార్డింగ్ స్టూడియోలను ఏర్పాటు చేసి, దాదాపు 600 మందికి పైగా నూతన కళాకారులకు దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలోనే, నేడు నాదస్వరంతో యావత్ రంగాన్ని ఊపేస్తున్న ప్రముఖ గాయని మంగ్లీ ని మొదటగా పరిచయం చేసింది భిక్షు నాయకే. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన బంజారా తీజ్ పాట "ధిమి ధిమి నాచ్" యూట్యూబ్‌లో సంచలనం సృష్టించి, లక్షలాది మంది మనసులను దోచుకుంది. తమ యూట్యూబ్ ఛానల్ ద్వారా బంజారా సంస్కృతి, పండుగల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు.
పదవులు వద్దనుకుని.. ప్రజా సంక్షేమమే ముద్దనుకుని!
ఆయనకు పదవుల కంటే ప్రజా సేవయే మిన్నగా అనిపించింది. సాంస్కృతిక శాఖలో ' స్టేట్ కోఆర్డినేటర్'గా, ప్రభుత్వ కల్చరల్ అడ్వైజర్‌గా పనిచేస్తున్న కాలంలో, పదవుల పరిమితుల్లో కాకుండా స్వేచ్ఛగా ప్రజలను చైతన్యపరచడం కోసం ప్రభుత్వ పదవులను సైతం త్యాగం చేశారు. మాతృభాషను, సంస్కృతిని కాపాడుకోవడానికి 'కెబిఎన్ తెలుగు టీవీ', కెబిఎన్ బంజారా టీవీ' ఛానళ్లను ప్రారంభించారు. రాజకీయాలకు అతీతంగా అందరినీ కలుపుకుపోతూ, నాయకులను, కళాకారులను ఒకే వేదికపైకి తెచ్చిన ఒక గొప్ప సాంస్కృతిక సారథిగా డాక్టర్ భిక్షు నాయక్ ప్రస్థానం నేటికీ దిశానిర్దేశం చేస్తూనే ఉంది.





# హలో తెలంగాణ ఉద్యమకారుడా.. చలో యాదగిరిగుట్ట..

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్..

**కోదాడ,( జనంసాక్షి):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్థాపించి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 27న యాదగిరిగుట్టలో నిర్వహించనున్న ఉద్యమకారుల సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ కోరారు. శనివారం కోదాడ పట్టణంలోని స్థానిక లారీ అసోసియేషన్ కార్యాలయంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గుండెపంగు రమేష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో చలో యాదగిరిగుట్ట పోస్టర్‌ను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు మరియు సంక్షేమం కొరకు కేకే కమిటీని నియమించినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను, వారి సంక్షేమ పథకాలను ప్రభుత్వం త్వరితగతిన అమలు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు ఉద్యమకారులకు 20 శాతం టికెట్లు కేటాయించి ప్రోత్సహించాలని కోరారు. అనంతరం ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆవుల రామారావు, జిల్లా అధ్యక్షుడు గుండెపంగు రమేష్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా నుంచి సుమారు 1000 మందికి పైగా ఉద్యమకారులు యాదగిరిగుట్ట సభకు తరలివెళ్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు భూపాల్, జగన్ యాదవ్, భాస్కర్, జోగు అంజన్న, కౌన్సిలర్, చీమ. నరేష్,తుపాకుల.భాస్కర్,ఎండి. ముజాహిద్, కుక్కడపు బాబు,ఏనుగుల. ఎల్లేశ్వరావు, కోళ్లూరి, వెంకటేశ్వర్లు, సైదులు నాయక్, బచ్చు రాజ్యం, బొమ్మ కంటి వీరబాబు,మేకపోతుల. శ్రీను, బెల్లంకొండ వేలాద్రి, ముక్కు రాములు, బొంత శివాజి, ఉడుం కోటేశ్వరరావు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.





## పేదరికం చదువుకు అడ్డుకాకూడదు

### ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థులకు 50వేల రూపాయల అందజేత

### సామాజిక బాధ్యత చాటుకున్న డాక్టర్లు మిన్న శివరామకృష్ణ విజయలక్ష్మి దంపతులు

**సూర్యాపేట (జనంసాక్షి):** సూర్యాపేట జిల్లా కేంద్రంలో గత 30 సంవత్సరాలుగా నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న విజయకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్లు మిన్న శివరామకృష్ణ, విజయలక్ష్మి దంపతులు తమ సామాజిక బాధ్యతను మరోసారి చాటుకున్నారు. ఇటీవల పెన్ పహాడ్ మండలం అనంతారం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థులు భీపంగ యశ్వంత్ ఉస్మానియా మెడికల్ కళాశాలలో, మామిడి ఇందు గాంధీ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీట్లు సాధించడం పట్ల అభినందిస్తూ ఒక్కొక్కరికి రూ. 25 వేల చొప్పున ఆర్థిక సహాయంతో పాటు మొదటి సంవత్సరానికి పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మిన్న శివరామకృష్ణ, డాక్టర్ విజయలక్ష్మి దంపతులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థులు ఉన్నత వైద్య విద్యలో సీటు సాధించడం ఆనందంగా ఉందన్నారు. వారు ఇరువురు పేదరికంలో ఉన్నారని, చదువుకునేందుకు పేదరికం అడ్డుకాకూడదనే ఆలోచనతో తాము ఈ ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. భవిష్యత్ లో కూడా ఇరువురు విద్యార్థులకు కావాల్సిన సహాయ సహకారాలను తమ ద్వారా అందజేస్తామన్నారు. డాక్టర్ దంపతుల దాతృత్వం పట్ల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. దాతలు అందించిన సహకారాన్ని సద్వినియోగం చేసుకొని వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసి, నిరుపేదలకు వైద్యాన్ని అందించేందుకు కృషి చేస్తామన్నారు.

## టీజేడబ్ల్యూఏ జాతీయ సలహాదారుగా డా. కొండ మల్లేశం గౌడ్

### జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం మరింత బలంగా గళం..

**రామన్నపేట, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ సలహాదారుగా స్థానికం జాతీయ తెలుగు దినపత్రిక సీఈఓ, చీఫ్ ఎడిటర్ డా. కొండ మల్లేశం గౌడ్ నియమితులయ్యారు. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం, ఐక్యత కోసం టీజేడబ్ల్యూఏ చేపడుతున్న కార్యక్రమాలకు ఆయన అనుభవం, సేవలు మరింత బలాన్నిస్తాయని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం నాగోల్‌లోని స్థానికం జాతీయ తెలుగు దినపత్రిక కార్యాలయంలో డా. కొండ మల్లేశం గౌడ్‌ను టిజెడబ్ల్యూఏ జాతీయ జనరల్ సెక్రటరీ, సందేశం టైమ్స్ సీఈఓ షెట్టి వెంకటేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి నియామకానికి సంబంధించిన ఐడీ కార్డు, ట్యాగ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా షెట్టి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం టీజేడబ్ల్యూఏ నిరంతరం కృషి చేస్తోందన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు వృత్తిపరమైన భద్రత, గౌరవం, ఐక్యత కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయ సలహాదారుగా డా. కొండ మల్లేశం గౌడ్ అందించే సూచనలు, సహకారం సంఘానికి ఎంతో ఉపయోగపడతాయని ఆకాంక్షించారు. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి గౌరవం, హక్కుల పరిరక్షణే లక్ష్యంగా టీజేడబ్ల్యూను మరింత పటిష్టంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ఆయన అన్నారు. డా. కొండ మల్లేశం గౌడ్‌కు జాతీయ సలహాదారు బాధ్యతలు అప్పగించడంపై పలువురు జర్నలిస్టులు, టీజేడబ్ల్యూఏ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.





## ప్రతి ఇంటికి మంచి నీరు అందించడమే లక్ష్యం

**జాజిరెడ్డిగూడెం మండల (జనంసాక్షి):** గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించడమే లక్ష్యమని గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న అన్నారు. శనివారం రామన్నగూడెం గ్రామంలోని ఎస్టీ కాలనీలో నూతన పైపులైన్ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామ పంచాయతీ నిధులు సుమారు లక్ష రూపాయల వ్యయంతో నూతన పైపులైన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్, వార్డు సభ్యులు తవిటి సైదులు, ముధావత్ తనేష్, ప్రవంతి, నాయకులు రేఖల సైదులు, నాగార్జున చారి, సంజీవ, సోమ్లా, లింగా, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నేటి తరానికి దిక్సూచి

### -త్యాగాల చరిత్ర పోరాటాలకు మార్గదర్శి -సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

**హుజూర్ నగర్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** దేశంలో తెలంగాణ ప్రాంతంలో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నేటి తరానికి దిక్సూచి లాంటిదని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం హుజూర్ నగర్ సిపిఐ కార్యాలయంలో ఇందిరాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాయుధ పోరాట నాయకుల త్యాగాల చరిత్ర నేటి దోపిడీకి వ్యతిరేకంగా జరిగే పోరాటాలకు మార్గదర్శిగా నిలుపుకోవాలని కోరారు. నిజాం దోపిడీకి వ్యతిరేకంగా సాయి ద పోరాటం ప్రారంభమై దేశంలో రైతు కార్మికుల హక్కుల కోసం,సమానత్వం కోసం సాయుధ పోరాటం స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఈ నెల 15న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా హుజూర్ నగర్ లో అమరులకు నివాళి అర్పించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, యల్లావుల రమేష్, సోమ గాని కృష్ణ, ఇందిరాల వెంకటేశ్వర్లు, చేన్నగాని సైదులు, మామిడి వెంకయ్య, యల్లావుల ఉమా, జడ వెంకన్న, జక్కుల శ్రీనివాస్, మామిడి నరసయ్య, జక్కుల రమేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.




## చింతల సురేష్ కు మాతృ వియోగం నివాళులర్పించిన

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుడిపల్లి మధుకర్ రెడ్డి

**జాజిరెడ్డిగూడెం మండల (జనంసాక్షి):** జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన చింతల వీరయ్య, నరేష్, సురేష్, నాగరాజుల తల్లి చింతల సత్తమ్మ నిన్న రాత్రి గుండెపోటుతో అకస్మాత్తుగా మృతిచెందారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపల్లి మధుకర్ రెడ్డి సత్తమ్మ కుటుంబీకులను పరామర్శించి, ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో డీ సీ సీ కార్యదర్శి వేల్పుల రమేష్ మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శిగ నసీర్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింగ కృష్ణమూర్తి, నర్సింగ వెంకన్న, నిమ్మల పాపయ్య, బోయపల్లి జలంధర్, రూపని ఇద్దయ్య, ఒర్సు మల్లయ్య, బోయపల్లి శేఖర్, సైదుల కిరణ్, కుంభం నరేష్, నర్సింగ సమ్మయ్య, సంకట బోయిన వెంకన్న, చింతల సైదులు, సూరు సైదులు, ఒర్సు నరేష్, కుంభం చంద్రం, కుంభం రాంబాబు, కుంభం వీరయ్య, నిమ్మల నిరంజన్, నిమ్మల కుమార్, నోముల చంటి, నర్సింగ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### సీపీ ఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

**జాజిరెడ్డిగూడెం మండల (జనంసాక్షి):** రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. శనివారం జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి లో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం భవనంలో జరిగిన నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుతో రైతులకు నీరు అందించి పంటలు కాపాడుతారని ఆశించిన రైతులకు కన్నీళ్లు మిగిలాయని అన్నారు. అంతేకాకుండా నకిలీ విత్తనాలు ఎరువులు, పురుగు మందులు ఫెర్టిలైజర్ షాపుల్లో, మార్కెట్లో విచ్చలవిడిగా యజమానులు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని మరో పక్క మార్కెట్లో దళారీల దోపిడీ పండించిన పంటకు మద్దతు ధర లేక వ్యవసాయంలో పెట్టిన పెట్టుబడి రాక రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని గుర్తు చేశారు. 24 గంటల ఉచిత కరెంటు ఇస్తామని మభ్యపెట్టి నేడు రెండు మూడు గంటలకే పరిమితం చేశారని దీనివలన రైతులు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు పంటలు ఎండిపోయి నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా 24 గంటల కరెంటు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సారెస్పీ రెండో దశకు నీటిని విడుదల చేసి రైతన్నలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వంపై తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, కందాల శంకర్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి వజ్జే శ్రీనివాస్, గుమ్మడవెల్లి ఉప్పలయ్య, కొమ్ము విజయ్ కుమార్, శిగ వెంకన్న, దేవరకొండ యాదగిరి, కనుకు నరసయ్య, నిమ్మనగోటి అబ్బులు, దేవులపల్లి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# యస్ &పిసి సెక్యూరిటీ సిబ్బందికి ముగిసిన ఫస్ట్ ఎయిడ్ & ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతులు..

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్12 (జనంసాక్షి):**
సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలనుండి వచ్చిన 26 మంది సెక్యూరిటీ సిబ్బందికి వారం రోజులపాటు జరిగిన 43వ బ్యాచ్ ఫస్ట్ ఎయిడ్ ు ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతుల శనివారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి పాల్గొన్న యం.డి. జాకీర్ హుస్సేన్, ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి మాట్లాడుతూ ప్రతి యూనిఫాం సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ మరియు ఫైర్ ఫైటింగ్‌పై పూర్తి స్థాయి అవగాహన అవసరమని, అందులో భాగంగా యస్&పి.సి. విభాగములో ప్రతి సెక్యూరిటీ సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ మరియు ఫైర్ ఫైటింగ్‌పై శిక్షణనివ్వడం జరుగుతుందని, తద్వారా సెక్యూరిటీ సిబ్బంది పనితీరు గణనీయంగా మెరుగు పడిందని, వారం రోజుల శిక్షణా కాలంలో ఫస్ట్ ఎయిడ్ మరియు ఫైర్ ఫైటింగ్‌లోని అన్ని అంశాలపై బోధించడం జరిగినదని, అందుకోసం మెయిన్ హాస్పిటల్, మైన్స్ రెస్క్యూ స్టేషన్, మరియు భద్రాద్రి కొత్తగూడెం ఫైర్ స్టేషన్ నుండి ఫ్యాకల్టీని తీసుకోవడం జరిగినదని, మనకు ఫస్ట్ ఎయిడ్ పై అవగాహన ఉంటే మన తోటి వారు ఆపదలో ఉన్నప్పుడు డాక్టర్ వద్దకు తీసుకు వెళ్ళే లోపు వారి ప్రాణాలను కాపాడవచ్చునని, మరియు మనం పని చేయు ప్రదేశాలలో అగ్ని ప్రమాదం సంభవించినపుడు వాటిని



నివారించి సింగరేణి ఆస్తులను పరిరక్షించగలమని, మెరుగైన వృత్తి నైపుణ్యంతో, క్రమశిక్షణతో, నీతినిజాయితీతో, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ సమాజాభివృద్ధికై సెక్యూరిటీ సిబ్బంది అందరూ పాటుపడాలని తెలిపారు. శ్రీ జ్యోతి అనాథ వృద్ధుల శరణాలయ నిర్వాహకులకు సెక్యూరిటీ సిబ్బందిచే నిత్యావసర సరుకులను వితరణ గావించారు. కోర్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరచిన . వేణుగోపాల్, ః. రాజ్ కుమార్ గార్లకు బహుమతి ప్రదానం చేశారు. డి. నారాయణ రెడ్డి, ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ వందనసమర్పణ గావించారు. ఈ కార్యక్రమంలో కె.రాజనర్సు, జూనియర్ ఇన్స్ట్రక్టర్, ట్రైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

## పోతిరెడ్డిపల్లి కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ తూటిపల్లి సత్తమ్మ-నాగయ్య

**పి.ఏ.పల్లి,సెప్టెంబర్ 12(జనంసాక్షి)**
పి.ఏ.పల్లి మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తూటిపల్లి సత్తమ్మ?నాగయ్య,ఉపసర్పంచ్ పిట్టల యాదగిరి పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల ప్రాధాన్యతను వివరించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకోవడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.




స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సునీత–యాదగిరి, జినుకల ఆంజనేయులు, తూటిపల్లి చంద్రయ్య, చితిరాల నాగరాజు,జినుకల యాదగిరి, తాళ్ల అంజయ్య,బోగోజు నర్సింహచారి, పిట్టల మొగులయ్య, తూటిపల్లి ఏడుకొండలు,తాళ్ల వెంకన్న,డీలర్ చీత్రాల మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# గుడిపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం..!

## 500 మందికి వైద్య పరీక్షలు.. ఉచితంగా మందులు,కళ్లద్దాల పంపిణీ

**పి.ఏ.పల్లి, సెప్టెంబర్ 12(జనంసాక్షి)**
గుడిపల్లి మండల ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా గుడిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.గ్రామ సర్పంచ్ కూన్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రముఖ యశోద హాస్పిటల్ వైద్య బృందం సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో వైద్యులు,నిపుణుల బృందం గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.కంటి పరీక్షలు,గర్భిణులకు గైనకాలజీ పరీక్షలు,ఈసీజీ, బీపీ,షుగర్ తదితర పరీక్షలను ఉచితంగా నిర్వహించారు.అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలను కూడా ఉచితంగా అందజేశారు. శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారికి అవసరమైతే యశోద హాస్పిటల్‌లో చికిత్సపై 20 శాతం డిస్కౌంట్ అందించనున్నట్లు వైద్య బృందం తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ కూన్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు




చేయడానికి ముందుకు వచ్చిన యశోద హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఒక్కరోజే సుమారు 500 మంది గ్రామస్తులు వైద్య సేవలను వినియోగించుకున్నారని పేర్కొన్నారు.ప్రజలు ముందస్తుగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స పొందవచ్చన్నారు. గ్రామంలో ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని సర్పంచ్ తెలిపారు.ఉచిత వైద్య శిబిరం నిర్వహించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి సర్పంచ్‌కు,యశోద హాస్పిటల్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# అధికారుల నిర్లక్ష్యం కరెంట్ స్తంభాన్ని అల్లుకున్న చెట్లు

## తహసీల్దార్ ఆఫీస్ దారిలో పొంచి ఉన్న ప్రమాదం

**మాడుగులపల్లి సెప్టెంబర్ 12( జనం సాక్షి):**
మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారిపై విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది హైవే పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని చెట్లు, తీగలు విపరీతంగా అల్లుకుపోవడంతో అసలు కరెంటు వైర్లు ఎక్కడున్నాయో కూడా కనిపించని దుస్థితి నెలకొంది ప్రతిరోజూ ఈ మార్గంలో అధికారులు, ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు వైర్లు చెట్లలో కలిసిపోవడంతో గాలివానకు షార్ట్ సర్క్యూట్ జరిగి పెద్ద ప్రమాదం జరిగే అవకాశముందని స్థానికులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి, స్తంభాన్ని అల్లుకున్న చెట్లను తొలగించి ప్రమాదాలను అరికట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# పర్యావరణ పరిరక్షణకు ఎలక్ట్రిక్ వాహనాలనే వాడాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**
భవిష్యత్తు అంతా ఎలక్ట్రిక్ వాహనాలదే అని సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్ రావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన జెవిఆర్ ఈ మొబిలిటీ ఎలక్ట్రికల్ బైక్ షోరూంను ఆయన ప్రారంభించి మాట్లాడారు . పెట్రోల్, డీజిల్ వాహనాలతో పోలిస్తే ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్,నిర్వహణ తక్కువ ఖర్చు ఉండటంతో వాహనదారులు ఎలక్ట్రికల్ వాహనాల వైపు మొగ్గుచూపుతున్నారని అన్నారు.ప్రపంచానికి పర్యావరణ కాలుష్యం ముప్పుగా మారిన నేపథ్యంలో విద్యుత్ వాహనాల వాడకం తప్పనిసరైందని అన్నారు.వాహనదారులకు నాణ్యమైన సేవలను అందించి వ్యాపారంలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.అనంతరం జెవిఆర్ ఈ బైక్స్ ఎండీ శింగంశెట్టి నీరజ ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ



తమ కంపెనీ ఎలక్ట్రిక్ బైక్స్ ను సామాన్యులకు అందుబాటులో ఉండేలా, పర్యావరణ హితమైన, తక్కువ ఖర్చుతో కూడిన ప్రయాణాన్ని అందించే లక్ష్యంతో తయారు చేసినట్టు తెలిపారు. వాహనదారులు తమ కంపెనీ ఎలక్ట్రికల్ వాహనాలను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెవిఆర్, రామసాని శ్రీనివాస నాయుడు, దంతాల రాంబాబు, మాజీ ఎంపీపీ లక్ష్మిరామకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, మౌనిక, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్వీట్ హౌస్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

**నేరేడుచర్ల సెప్టెంబర్ 12 ( జనంసాక్షి):**
పట్టణంలో మిర్యాలగూడ బస్ స్టాప్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన బ్రహ్మజీ స్వీట్ హౌస్ ను నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొనతం చిన్న వెంకటరెడ్డి శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి యువతకు అనేక రంగాలలో రాణించడానికి అవకాశాలు ఉన్నాయని స్వయం ఉపాధితో తన కుటుంబాన్ని పోషించడమే కాకుండా నలుగురికి ఉపాధి కల్పించేలా ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని స్వీట్ హౌస్ యజమాని అంబటి వెంకట బ్రహ్మజీ కి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యఅతిథిగా ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ గరిడేపల్లి సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ పాల్గొన్న ఈ కార్యక్రమంలో రాచకొండ రామన్న ,వీరబాబు, అజ్మతుల్లా,ముక్కంటి, తాళ్లూరి లక్ష్మీనారాయణ, చింతకాయల రాము, ఆత్మూర్ రమేష్, ఊట్కూరి నటరాజ్, తదితరులు పాల్గొన్నారు.







**స్నేహితుడి కుటుంబానికి చేయూత**

**కనగల్లు, సెప్టెంబర్ 12 (జనంసాక్షి)**
స్నేహంలో చేదోడు వాదోడుగా మెలుగుతూ అకస్మాత్తుగా మృతి చెందిన మండలంలోని పొనుగోడు గ్రామా వాసి మండల నరేష్ మామధ్య నుంచి దూరమై తిరిగిరాని లోకానికి వెళ్లిపోయాడని భావించి తోటి స్నేహితులు తోచినంత డబ్బును సమకూర్చి అతని తల్లి మండలి అం డా లుకు అందజేశారు. ఆర్థికంగా చేయూతనిచన వారిలో మెరుగు వెంకన్న, బొందు రవి,నిమ్మల రాజు, తలారి రాజు, కట్టా శ్రీను, బొందు మహేష్ బొందు రాజు, యాకాలపు నాగరాజు, గంట రాజేష్, తదితరులున్నారు.

# శ్రీరామ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**సూర్యాపేట(జనంసాక్షి):**
వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరు తమ ఇంటిలో మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని శ్రీరామ్ సేవా ట్రస్ట్ చైర్మన్ తోట శ్యామ్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అలంకార్ సెంటర్ లో శ్రీరామ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత బంకమట్టితో చేసిన వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పర్యావరణహిత మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ కోసమే తాము మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వీర్లపాటి రమేష్, మహంకాళి రమేష్, నడిపల్లి ప్రవీణ్ కుమార్, ఓరుగంటి అనిల్,రేపాల యాదగిరి, మురారిశెట్టి శ్రీధర్, వందనపు రజనీకాంత్, బూర్లే మధు, యామా



లక్ష్మీనారాయణ, కక్కిరేణి వెంకన్న, గుండా శంకర్, పాలవరపు రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

### క్రీడాకారులకు సైకిళ్ల పంపిణీ...

# క్రీడాకారుల ఇబ్బందులను గుర్తించి వాకర్స్ క్లబ్ చేయూత

కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్12 (జనంసాక్షి):

క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వాకర్స్ క్లబ్ సభ్యులు ముందుకు వచ్చి సైకిళ్లు అందించారు. శ్రీనివాస కాలనీలోని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్‌లో అథ్లెటిక్స్ శిక్షణ పొందుతున్న గిరిజన క్రీడాకారిణులకు కాల్వ ప్రకాష్, కట్ట వెంకటనారాయణ, సంజీవరావు, రామ్మూర్తి, రెహమాన్ సహకారంతో అందించిన సైకిళ్లను కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కే. సుజాత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు సైకిళ్లు అందించిన దాతలను అభినందిస్తూ, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని అన్నారు.

వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు కాల్వ ప్రకాష్ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుంచి క్రీడాకారులు నడిచి గ్రౌండ్‌కు వచ్చి శిక్షణ పొందుతున్న విషయాన్ని గుర్తించి సైకిళ్లు అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. క్రీడాకారుల అభివృద్ధికి తమ సహకారం కొనసాగుతుందని చెప్పారు.

అనంతరం ఇటీవల డాక్టరేట్ పొందిన మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ సంజీవరావును కమిషనర్ కే. సుజాత సన్మానించారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు కనగాల అనంతరాములు, చావా రవి, డి. కృష్ణార్జున్ రావు, రాణి, ఎలక రామస్వామి, పీడీ సునీత, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కే. మహీధర్, అథ్లెటిక్స్ కోచ్ పి. నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.






# తల్లీబిడ్డల ఆరోగ్యానికి రోటరీ అండ

### 70 సంరక్షణ కిట్ల పంపిణీ.. రూ.35 వేల విలువైన సేవ

భద్రాచలం సెప్టెంబరు 12 (జనంసాక్షి)

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద గర్భిణులు, బాలింతలకు అండగా నిలిచేందుకు రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం మరో సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం గర్భిణులు, బాలింతలకు ఉచితంగా తల్లీబిడ్డల సంరక్షణ కిట్లను పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ భద్రాచలం అధ్యక్షుడు షేక్ అజీమ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు రూ.35 వేల విలువైన 70 సంరక్షణ కిట్లను లబ్ధిదారులకు అందజేశారు. ప్రతి కిట్‌లో గర్భిణులు, బాలింతల ఆరోగ్యానికి ఉపయోగపడే మల్టీవిటమిన్ టానిక్, ప్రొటీన్ పౌడర్, బ్రెడ్‌తో పాటు రెండు రకాల పండ్లను అందించారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో తల్లీబిడ్డల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. పేదల కోసం రోటరీ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను వారు అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేదలకు తమ సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రోటరీ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి పాపినేని రాజేష్, ట్రెజరర్ కె.రామకృష్ణ, సలహాదారులు యశోద రాంబాబు, వీరయ్య, ప్రభాకర్‌గుప్తా, డాక్టర్ వి.సంతోష్, విద్యాసాగర్, ఎండీ రఫీ, ఒకరయ్య, వి.రాజశేఖర్, పి.మోహన్‌కృష్ణ, వి.సాంబశివరావు, డి.బాలాజీ, సీతారామరెడ్డి, చలపతి తదితర రోటేరియన్లు, ఆసుపత్రి వైద్య సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

### కరువు ఛాయలు చెరిపేసిన భారీ వర్షం..

# రైతుల కళ్లలో ఆనందం!

### - బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా జలకళ

### కాలువలు, రహదారులు జలమయం..

### - పంట పొలాలకు ప్రాణధారగా వర్షం

బూర్గంపహాడ్ సెప్టెంబర్ 12 (జనంసాక్షి)

ఎన్నో రోజులుగా వర్షాల కోసం ఎదురుచూస్తున్న బూర్గంపహాడ్ మండల రైతులకు శనివారం కురిసిన భారీ వర్షం కొత్త ఆశలు నింపింది. మండల వ్యాప్తంగా ఒక్కసారిగా కుండపోతగా వర్షం కురవడంతో కాలువలు, లోతట్టు ప్రాంతాలు, రహదారులు జలమయమయ్యాయి. పలు ప్రాంతాల్లో వర్షపు నీరు రోడ్లపై ప్రవహిస్తూ కనిపించింది.

ఈ ఏడాది ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో పంటల పరిస్థితిపై ఆందోళన చెందిన రైతులకు తాజా వర్షం ఊరటనిచ్చింది. ఎలినో ప్రభావంతో వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత ఇదే అతిభారీ వర్షమని రైతులు చర్చించుకుంటున్నారు. ఈ వర్షంతో మెరక పొలాలు సైతం తడిసి ముద్దవడంతో పంటలకు ఎంతో మేలు జరుగుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షంతో ఎండిపోయిన పంట పొలాలు ఒక్కసారిగా జలకళను సంతరించుకున్నాయి. పొలాల్లోకి నీరు చేరడంతో సాగుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని రైతులు చెబుతున్నారు. వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. మరోవైపు చిన్నారులు, పెద్దలు సైతం వర్షాన్ని ఆస్వాదిస్తూ కేరింతలు కొట్టారు. చాలాకాలం తర్వాత ప్రకృతి ప్రసాదించిన ఈ భారీ వర్షం మండల ప్రజలకు ఒకవైపు ఆనందాన్ని, రైతులకు మరోవైపు పంటలపై కొత్త ఆశలను నింపింది.





# భద్రాచలంలో ఘనంగా జాతీయ లోక్ అదాలత్

### - కక్షిదారులకు సత్వర న్యాయం అందించడమే లోక్ అదాలత్ లక్ష్యం

భద్రాచలం సెప్టెంబర్ 12 (జనంసాక్షి)

భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు, అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణాల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ , జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శివ నాయక్ మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులకు సత్వర న్యాయం అందడంతో పాటు సమయం, ఖర్చు ఆదా అవుతుందని తెలిపారు. రాజీకి అవకాశం ఉన్న కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ మంచి వేదికని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ల ద్వారా వివాదాలను సఖ్యతతో పరిష్కరించుకోవచ్చన్నారు. కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న రాజీకి అవకాశం ఉన్న కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవడం ద్వారా కక్షిదారులకు త్వరితగతిన ఉపశమనం లభిస్తుందని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో 74 జరిమానా కేసుల్లో రూ.2.50 లక్షలు వసూలయ్యాయి. 28 రాజీ కేసులు, 15 చెక్ బౌన్స్ కేసులు పరిష్కారమయ్యాయి. అలాగే 27 బ్యాంకు కేసులకు సంబంధించి రూ.41,41,600లు వసూలయ్యాయి. అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో 890 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించి రూ.1,95,900లు, 37 పెట్టీ కేసులకు గాను రూ.6,500లు వసూలయ్యాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏ. దుర్గాభవాని, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి, భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసన్, సంయుక్త కార్యదర్శి తాత లలిత, కోశాధికారి దన్నాన రాము, లేడీ రిప్రజెంటేటివ్ తరుణి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఎస్ బీఐ భద్రాచలం మెయిన్ బ్రాంచ్ మేనేజర్, సిబ్బంది, లోక్ అదాలత్ సభ్యులు రావి రామ్మోహన్, పి. భాస్కరరావు, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. అలాగే కక్షిదారులకు రోటరీ అధ్యక్షుడు ఎస్.కె. అజీమ్, ప్రధాన కార్యదర్శి పి. రాజేష్, కోశాధికారి కొత్త రామకృష్ణ అల్పాహారం పంపిణీ చేశారు. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కక్షిదారులకు పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేశారు.

# స్మార్ట్ కిడ్జ్ లో వేడుకగా గణేష్ చతుర్థి సంబురాలు

**○మట్టి గణపతులనే పూజించాలని**

**చైతన్య ర్యాలీ**

**○చిట్టి చేతులతో మట్టి గణపయ్యల తయారీ**

**ఖమ్మం సెప్టెంబర్ 12, (జనంసాక్షి) :**
స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం గణేష్ చతుర్థి సంబరాలు ఉత్సాహంగా జరిగాయి. పాఠశాల చిన్నారులు తమ చిట్టి చేతులతో మట్టి గణపయ్యలకు రూపం ఇచ్చి మట్టి గణపతిని పూజించాలనే సందేశాన్ని అందించారు. మట్టి గణపయ్యలతో నగరంలో పాఠశాల చిన్నారులు చైతన్య ర్యాలీ నిర్వహించారు. మట్టి గణపతులను పూజించాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని, ఎకో ఫ్రెండ్లీ గణపయ్యలతో పూజించడం ద్వారా కాలుష్యాన్ని దూరం చేయవచ్చు అని తెలియజేస్తూ నిర్వహించిన అవగాహన ర్యాలీ నగర ప్రజలను ఆకట్టుకున్నది. పూలతో, పిండితో, పలురకాల ఆకులతో, పండ్లు, వివిధ రకాల కూరగాయలు, దినుసులతో వినాయక ఆకృతులలో ప్రతిమలను తయారు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ మాతృ వాక్య పరిపాలన కోసం వినాయకుడు నిరంతరం మాతృ ప్రేమను చాటి చెప్పారని తెలిపారు. ఎకో ఫ్రెండ్లీగా మట్టి గణపయ్యలను పూజించాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయానిక రంగులతో రూపొందించిన వినాయకులను పూజించడం ద్వారా జల కాలుష్యం, వాయు కాలుష్యం, వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపయ్యల విగ్రహాలను పూజించాలని కోరారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించడానికి ఎకో ఫ్రెండ్లీ గణపతిని పూజించాలని విద్యార్థులలో అవగాహన పెంచేందుకు తమ పాఠశాలలో విద్యార్థులతోనే పలు రకాల మట్టి వినాయకులను తయారు చేసే కార్యక్రమంతో అవగాహన కల్పించామని పేర్కొన్నారు. గణేష్ ఉత్సవాలు సామూహికంగా ప్రజలలో చైతన్యాన్ని, సహకార





భావనను, మైత్రి బంధాన్ని పెంపొందిస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లోకి వలసల జోరు..

**-కామంచికల్ గ్రామపంచాయతీ పరిధిలో బీఆర్ఎస్, సీపీఐ నుంచి 25 కుటుంబాల చేరిక**

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 12(జనంసాక్షి)**
కామంచికల్ గ్రామపంచాయతీ పరిధిలో బీఆర్ఎస్, సీపీఐ పార్టీలకు చెందిన 25 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. శనివారం ఖమ్మంలోని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వమని అన్నారు. ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను గడపగడపకూ చేరుస్తున్నామని పేర్కొన్నారు. ప్రజా పాలనకు జై.. కాంగ్రెస్‌లో చేరికలకు సై అంటూ వలసల జోరు కొనసాగుతోందని అన్నారు. కాంగ్రెస్‌లో చేరిన ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ×ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ప్రతాపనేని రఘు, మాజీ సర్పంచ్ యాదా లింగయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ మక్కా మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ కె. మైబు, జంగాల రామారావు, చింతకాయల వెంకన్న, బండారు నాగేశ్వరరావు, దాసరి వెంకటనారాయణ, అనంతనేని మురళి, లక్ష్మణ్, జంగం అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులు సమాజానికి దిక్సూచీలు

**నల్గొండ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి**

**యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానం**

**కొత్తగూడెం జిల్లా క్రైమ్ ,సెప్టెంబర్ 12 (జనం సాక్షి):**
ఉపాధ్యాయులు సమాజానికి దిక్సూచీ లాంటి వారని, వారి దిశా నిర్దేశంలో విద్యార్థులు తమ ప్రతిభకు పదునుపెట్టి ఉన్నతులుగా ఎదుగుతారని నల్గొండ జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.రమాదేవి అన్నారు. యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు జె.బి. బాలు ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి వారికి అవార్డులను ప్రదానం చేశారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో జిల్లాలోని 24 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ముఖ్య అతిథులు డిప్యూటీ కలెక్టర్ రమాదేవి, భద్రాచలం మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్, టీజీఓ జిల్లా అధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య చేతులమీదుగా అవార్డులు అందచేసి సత్కరించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించే అంశాలు భవిష్యత్తుకు భరోసా కల్పిస్తాయన్నారు. ప్రతీ విద్యార్థి ఉపాధ్యాయులకు ముఖ్యమేనని చెప్పారు. ఎంతోమంది ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ బాల్యంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యాభ్యాసం చేశారని గుర్తుచేశారు. ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, పాఠశాలలు దేవాలయాలు అయితే అందులో ఉపాధ్యాయులు దేవుళ్లతో సమానమని అభివర్ణించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిపై మరింత బాధ్యత పెరుగుతుందని అన్నారు. జిల్లా ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రంగా ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులంటే సమాజంలో ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. ప్రతీ ఉపాధ్యాయుడు తమ తరగతిగదిలోని ప్రతి విద్యార్థికి విలువలతో కూడిన విద్యను అందిస్తారని చెప్పారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఎం.రమ (పాల్వంచ), బి.బాలాజి (చుంచుపల్లి), వి.రాజశ్రీనివాసరావు (భద్రాచలం), సోయం కృష్ణ (దుమ్ముగూడెం), ఎన్.శ్రీనివాస్ (పాల్వంచ), టి.వనజ (అశ్వాపురం), షాబీర్‌బాషా (పినపాక), వి.వి. కోటేశ్వరరావు (మణుగూరు), బి.రమేష్ రాథోడ్ (ములకలపల్లి), బి.బాబూరావు (బూర్గంపాడు), ఎం.రూపావినయ్ (చర్ల), టి.శ్రీరాములు (చంద్రుగొండ), జి.మోహన్‌లాల్ (లక్ష్మీదేవిపల్లి), పి.సుధశ్రీ (పాల్వంచ), ఎం.రాజయ్య (చుంచుపల్లి), వి.దస్రు (ములకలపల్లి), బి.రాము (చుంచుపల్లి), ఆర్.నాగజ్యోతి (జూలూరుపాడు), ఎన్.కిరణ్ కుమార్ (చంద్రుగొండ), బి.సుజాత (సుజాతనగర్), ఎస్.రాజశేఖర్ (పాల్వంచ), ఎస్.కె.నజియా (చుంచుపల్లి), ఎం.పుష్పలత (ఇల్లందు), ఐ. నాగమణి (దమ్మపేట) లకు అవార్డులు అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ గౌరవ జిల్లా అధ్యక్షులు బి. వీరు నాయక్, ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు సాయి క్రిష్ణ, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, రత్నాకర్, హనుమాన్ జిమ్ కమలాకర్, జుబ్బు, మొక్కల బాలు, రాజేష్, రంగ, సుభాని, జయశ్రీ, వర ప్రసాద్, బాలకృష్ణ ,నాగ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

**వైరా సీఐ వెంకట ప్రసాద్**

**చింతకాని, సెప్టెంబర్ 12 (జనం సాక్షి)**
గణేష్ ఉత్సవాల నిర్వహణలో నిర్వాహకులు పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని వైరా సీఐ వెంకటప్రసాద్ సూచించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు గణేష్ ఉత్సవకమిటీలు, మండప నిర్వాహకులు, డీజే సౌండ్ సిస్టం యజమానులతో చింతకాని పోలీస్ స్టేషన్లో ఎస్సై నరేష్ తో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మండపాల వద్ద భద్రతా ప్రమాణాలు పాటించడం, సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం, విద్యుత్ భధ్రతా చర్యలు తీసుకోవడం, అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు. మండపాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా డీజేలకు ఎలాంటి అనుమతి లేదన్నారు. లౌడ్ స్పీకర్ల వినియోగంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా అధిక శబ్దం చేయరాదని స్పష్టం చేశారు. శోభయాత్ర, నిమజ్జనం సమయంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసుల సూచనలు, మార్గదర్శకాలను పాటించాలని తెలిపారు. పోలీసులతో సమన్వయం చేసుకుంటూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చింతకాని ఎస్సై జి. నరేష్, ఏఎస్సైలు లక్ష్మణ్ , సువర్ణబాబు, సిబ్బంది, గణేష్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

# శ్రీ ఆదర్శలో పర్యావరణహిత గణపయ్యలు

**చింతకాని, సెప్టెంబర్ 12 (జనం సాక్షి)**
పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ నాగులవంచ శ్రీ ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు వినూత్నంగా మట్టి, పిండి, సహజ పదార్థాలతో పర్యావరణహిత వినాయక విగ్రహాలను రూపొందించి శనివారం ప్రదర్శించారు. రసాయన రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌కు దూరంగా ఉండేలా సహజ పదార్థాలతో విగ్రహాలను తయారు చేసి తమలోని సృజనాత్మకతను చాటుకున్నారని పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ పేర్కొన్నారు. వినాయక చవితి సందర్భంగా పర్యావరణానికి హాని కలిగించని మట్టి, సహజ పదార్థాలతో తయారు చేసిన విగ్రహాలను వినియోగించడం ద్వారా చెరువులు, కాలువలు, నీటి వనరులను కాలుష్యం నుంచి కాపాడవచ్చని విద్యార్థులకు వివరించారు. పర్యావరణహిత విగ్రహాల వినియోగం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని సూచించారు. విద్యార్థులు



రూపొందించిన పర్యావరణహిత వినాయక విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల్లో మూడవ తరగతి చదువుతున్న విద్యార్థులు నేతి జశ్విత, కోపూరి నయిన, జల్లా వీక్షశ్రీ, కస్తూరి లీలాకృతి, బంధం శాంత కుమార్, ఎరదేశి హిమబిందు తయారుచేసిన పర్యావరణహిత విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులను పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# సారపాకలో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి



**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 12 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం వేపలగడ్డ గ్రామపంచాయతీలో ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో 10 కొత్త విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేసిన తరహాలోనే సారపాకలోనూ విద్యుత్ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు. సారపాకలోని పలు కాలనీల్లో నెలకొన్న లో-ఓల్టేజ్ సమస్యల నివారణకు కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. సర్పంచ్, పంచాయతీ పాలకవర్గం విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

# పడకేసిన పారిశుధ్యం !

## కార్పొరేషన్ అధికారుల పనితీరు పై మండిపడ్డ మాజీ కార్పొరేటర్ తోట రామారావు



**ఖమ్మం కార్పొరేషన్ సెప్టెంబర్ 12 (జనంసాక్షి)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 48వ డివిజన్ లో పడకేసిన పారిశుధ్యం పై, కార్పొరేషన్ అధికారుల పని తీరు పై శనివారం మాజీ కార్పొరేటర్ తోట రామారావు మరో సారి మండి పడ్డారు. 48వ డివిజన్ ప్రాంత పరిధి పెద్దదని పూర్తి స్థాయిలో సిబ్బంది లేక పారిశుద్ధ్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, సిబ్బంది పెంచాలని, విపరీతంగా పెరిగిన చెట్లు,చెత్తను పరిశుభ్రం చేసే విధంగా వారంలో మూడు రోజులు జెసిబి కేటాయించాలని, అనేకమార్లు వినతి పత్రం ఇచ్చిన స్పందించే పరిపాలన లేదని సామాన్య మానవుని పరిస్థితి ఏంటి అని కార్పొరేషన్ అధికారులపై మండిపడ్డారు. కార్పొరేషన్ అధికారులు స్పందించకపోయినా ఈ ప్రాంత మాజీ ప్రజా ప్రతినిధిగా, ప్రజా ఆరోగ్య దృష్ట మా సొంత నిధులతో అనేకసార్లు జెసిబి ఏర్పాటుచేసి పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టిని సారించామని, ప్రస్తుతం సొంత ఖర్చులతో, జెసిబి ఏర్పాటు చేసుకొని స్థానిక గణేష్ నగర్ ప్రాంతంలో డ్రైనేజు,విపరీతంగా పెరిగిన చెత్తాచెదారులను, వినాయక చవితి పండగను పురస్కరించుకొని గణేష్ మండపాల స్థలాలు కూడా పరిశుభ్రం చేస్తున్నట్టు తెలియజేశారు. గత వారం భగీరథ పైపులైను నిర్మాణంలో కూడా మా సొంత ట్యాంకర్ తో ప్రజలకు ఇబ్బంది లేకుండా మంచినీటి సరఫరా చేయడం జరిగిందని. ఇలా ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలపై స్పందిస్తూ ఎప్పటికప్పుడు వారి సమస్యల పరిష్కారంలో ఉన్న సందర్భంలో అనేకసార్లు కార్పొరేషన్ అధికారులకు సిబ్బంది విషయం, జెసిబి తదితర అవసరాల నిమిత్తం ఎన్నిసార్లు వినతిపత్రం ఇచ్చిన స్పందించకపోవడం చాలా బాధాకరమని తెలియజేస్తూ ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ప్రజలకు అవసరమైన పారిశుద్ధ్యం, మంచినీటిపై తగు చర్య తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ బాబు, అంజయ్య, గుణ గంటి శ్రీనివాస గౌడ్, యాసారపు ఉపేందర్ , తోట రమేష్, చేతి క్రిష్ణ, రమణ, ప్రభాకర్, నవీన్,కిషన్ నాయక్, బాబా తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలి

### సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కమటం వెంకటేశ్వర్లు



**అశ్వాపురం సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** తెలంగాణ విముక్తి దినమైన సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కమటం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజాం, రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు కీలక పాత్ర పోషించారని, వేలాది గ్రామాలు విముక్తి పొందడంతో పాటు పేదలకు భూములు పంపిణీ జరిగాయని తెలిపారు. ఈ పోరాటాన్ని కేవలం హిందూ?ముస్లిం వివాదంగా చిత్రీకరించడం చరిత్రను వక్రీకరించడమేనన్నారు. షేక్ బంధగి, షోయబుల్లా ఖాన్, మఖ్దూం మొహియుద్దీన్ వంటి ముస్లిం యోధులు కూడా పోరాటంలో ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో నిజాం పాలిత ప్రాంతాల్లో సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహిస్తున్నప్పుడు తెలంగాణలోనూ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కమటం వెంకటేశ్వర్లు కోరారు.





## వినాయక చవితి సందర్భంగా గిరిజన దర్బార్, ప్రజావాణి రద్దు

**భద్రాచలం సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** వినాయక చవితి పండుగను పురస్కరించుకుని భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించే గిరిజన దర్బార్, సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజావాణి కార్యక్రమాలను రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు. సెప్టెంబర్ 14న సోమవారం నిర్వహించాల్సిన గిరిజన దర్బార్‌ను పండుగ సెలవు కారణంగా రద్దు చేసినట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ వెల్లడించారు. సంబంధిత అధికారులు అందుబాటులో ఉండని నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గిరిజనులు తమ సమస్యలపై దరఖాస్తులు సమర్పించేందుకు ఆ రోజు ఐటీడీఏ కార్యాలయానికి రావద్దని సూచించారు. అదేవిధంగా భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమం కూడా రద్దు చేసినట్లు సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారులు పండుగ సెలవు కారణంగా అందుబాటులో ఉండరని, ప్రజలు దరఖాస్తుల కోసం కార్యాలయానికి రావద్దని సూచించారు. పండుగ సెలవు నేపథ్యంలో రెండు కీలక ప్రజా కార్యక్రమాలు రద్దు కావడంతో ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని అధికారులు కోరారు.


**ఎస్వీఎం సెంట్రల్ పబ్లిక్ స్కూల్‌లో**

## ఘనంగా గణేష్ చతుర్థి వేడుకలు

**ఖమ్మం, (జనంసాక్షి) :** స్థానిక శ్రీనివాస నగర్‌లోని ఎస్వీఎం సెంట్రల్ పబ్లిక్ స్కూల్‌లో గణేష్ చతుర్థి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో పాఠశాల ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని వేడుకలకు మరింత శోభను తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొండ శ్రీధర్ రావు మాట్లాడుతూ.. వినాయక చవితి భక్తి, ఐక్యత, క్రమశిక్షణతో పాటు పర్యావరణ పరిరక్షణ వంటి విలువలను విద్యార్థుల్లో పెంపొందిస్తుందని అన్నారు. పండుగల సాంస్కృతిక ప్రాధాన్యతను విద్యార్థులు తెలుసుకోవడంతో పాటు వాటిని బాధ్యతాయుతంగా జరుపుకోవాలని సూచించారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు మట్టి వినాయక ప్రతిమలను ఉపయోగించాలని కోరారు. పాఠశాల ప్రిన్సిపాల్ పీవీఆర్. మురళీ మోహన్, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులకు గణేష్ చతుర్థి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

## వర్షపు నీరు లేక ఎండుతున్న వరి, పత్తి పంట లకు ప్రాణం పోసిన వర్షం





**పెనుబల్లి,సెప్టెంబర్12(జనంసాక్షి)** పెనుబల్లి మండలంలో శనివారం మధ్యాహ్నం కురిసిన వర్షం రైతులకు కాసింత ఊరట నిచ్చింది. గత 15 రోజులుగా వర్షాలు కురవక నీరు లేక ఎండిపోతున్న వరి పొలాలకు, పత్తి చేలకు ఈ వర్షం మళ్లీ జీవం పోసినట్లయింది. పూత కాయల మీద ఉన్న పత్తి పంటకు ఈ వర్షంబంగారంతో సమానం. గత 15 రోజులుగా వరి పొలాలకు, పత్తి చేలకు నీరు లేక భూమి నెర్రలు బారటం తొ రైతులు ఎరువులు కూడా చల్ల లేదు. భారీ వర్షం కాకపోయినా ఓ మాదిరి పెద్ద వర్షం పడటంతో వరి పొలాల్లో నీరు నిలిచాయి, వర్షం పడిన రెండో రోజు నుంచి రైతులు వరి పొలాలకు, పత్తి చేలకు మందులు చల్లడం మొదలుపెడతారు. ఈ వర్షం మరలా పది రోజులు వరకు వరి పొలాలకు, పత్తి పంటకు ప్రాణం పోసినట్లయినీది.



## డీజేలకు అనుమతులు ఇవ్వొద్దు

**మధిర, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** రాబోయే వినాయక చవితి సందర్భంగా డీజే కార్యక్రమాలకు అనుమతులు ఇవ్వకుండా, అధిక శబ్ద కాలుష్యాన్ని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు మధు కోరారు. శనివారం మధిర టౌన్ లోనే బోడెపూడి భవన్ లో జరిగిన టౌన్ డివైఎఫ్ఐ కమిటీ సమావేశం కి ముఖ్యఅతిథిగా హాజరైన బొడ్డు మధు యువతలో గంజాయి డ్రగ్స్ మద్యాన్ని దూరం చేసేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని రాబోయే వినాయక చవితి సందర్భంగా డీజే లకు అధిక సౌండ్ పొల్యూషన్ కు నివారణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ మేరకు మధిర టౌన్ సీఐకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బొడ్డు మధు మాట్లాడుతూ.. డీజేలు, అధిక శబ్దాలతో నిర్వహించే కార్యక్రమాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా యువతపై డీజే సంస్కృతి ప్రతికూల ప్రభావం చూపుతోందని, కొందరు యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల ప్రభావంతో గొడవలు, రోడ్డు ప్రమాదాలు, ఇతర అవాంఛనీయ ఘటనలు జరిగే అవకాశం ఉందన్నారు. అధిక శబ్ద కాలుష్యం వల్ల మానసిక ఒత్తిడి, నిద్రలేమి, రక్తపోటు వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు, వృద్ధులు, చిన్నపిల్లలు, అనారోగ్యంతో ఉన్నవారిపై అధిక శబ్దం మరింత ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ప్రజల ఆరోగ్యం, శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని డీజే కార్యక్రమాలపై నియంత్రణ విధించాలని, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించే కార్యక్రమాలకు అనుమతులు ఇవ్వకూడదని కోరారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీఐకి విజ్ఞప్తి చేశారు. యువత భవిష్యత్తును కాపాడేందుకు మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టడంతోపాటు, అధిక శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు పోలీసులు, అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని బొడ్డు మధు కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వడ్రనపు మధు డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సైదులు టౌన్ నాయకులు గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సారపాకలో ఎస్ఐఆర్ ఓటర్ల విచారణ

### నోటీసులు అందుకున్న వారు ఆధారాలతో హాజరుకావాలి



**బూర్గంపహాడ్ సెప్టెంబరు 12 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా సారపాక గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం ఎస్ఐఆర్ విచారణ సమావేశం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గుగులోత్ శివరాం నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ కె ఆర్ కె ప్రసాద్, ఎంపీడీవో జమాలారెడ్డి, ఈఓ జి.రవికుమార్ పాల్గొని ఓటర్లకు పలు సూచనలు చేశారు. ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లు తప్పనిసరిగా ఆధార్ కార్డుతో పాటు నోటీసులో సూచించిన 11 రకాల ధ్రువీకరణ పత్రాల్లో తమకు వర్తించే ఆధారాలను సమర్పించాలని అధికారులు సూచించారు. ఈ నెల 13వ తేదీ నుంచి 195 నుంచి 218 వరకు పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బూత్ స్థాయి అధికారులు సారపాక గ్రామపంచాయతీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అవసరమైన పత్రాలతో విచారణకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ అధికారి ప్రసాద్, బూర్గంపహాడ్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పూలపెల్లి సుధాకర్ రెడ్డి, ఐఎన్టీయూసీ జిల్లా కార్యదర్శి పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వార్డు సభ్యులు తిరుపతి ఏసోబు, కాంగ్రెస్ నాయకులు తిరుపతి చంటి, భూక్య లక్ష్మణ్, బూత్ స్థాయి అధికారులు, పంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలకు ఆర్థిక స్వేచ్ఛపై హర్షం

**అశ్వాపురం సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** గ్రామ పంచాయతీల సొంత ఆదాయం నేరుగా పంచాయతీ బ్యాంకు ఖాతాల్లో జమ చేసి, గ్రామసభ తీర్మానం మేరకు వినియోగించుకునేలా అసెంబ్లీలో చట్ట సవరణకు ఆమోదం లభించడంపై మనుబోతులగూడెం సర్పంచ్ పొడియం పవన్, ఉపసర్పంచ్ పొడియం భీమరాజు, మిట్టగూడెం సర్పంచ్ జిమ్మా ఝాన్సీ, ఉపసర్పంచ్ శీలం సంజీవరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించే ఈ నిర్ణయంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు మరింత వేగంగా చేపట్టేందుకు అవకాశం కలుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## వినాయక ఉత్సవాల్లో నిబంధనలు తప్పక పాటించాలి

### అశ్వాపురం సీఐ ఎల్లయ్య సూచనలు

**అశ్వాపురం సెప్టెంబర్ 12 (జనంసాక్షి):**
వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఉత్సవ కమిటీలు తెలంగాణ పోలీస్ శాఖ సూచించిన నిబంధనలు తప్పక పాటించాలని అశ్వాపురం ఇన్స్పెక్టర్ ఎల్లయ్య సూచించారు. శనివారం ఆయన మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఉత్సవాల సందర్భంగా మద్యం, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. విద్యుత్ తీగలు, ట్రాఫిక్, రహదారి సమస్యల విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా మండపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నిమజ్జనం సమయంలో కూడా పోలీసుల సూచనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. ప్రతి ఉత్సవ కమిటీ స్థానిక అశ్వాపురం పోలీస్ స్టేషన్‌లో కమిటీ పేరు, సభ్యుల వివరాలను నమోదు చేసుకుని అవసరమైన అనుమతులు పొందాలని సీఐ ఎల్లయ్య స్పష్టం చేశారు. ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ శాఖకు సహకరిస్తూ గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలని ఆయన కోరారు.

## గణేష్ మండపానికి పోలీసుల అనుమతులు తప్పనిసరి

### మధిర టౌన్ ఎస్.హెచ్.ఓ దోమల రమేష్

మధిర, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):



గణేష్ నవరాత్రుల నవరాత్రులలో భాగంగా పట్టణ వీధుల్లో గణపతి విగ్రహాలను ప్రతిష్టపన చేసే నేపథ్యంలో నిర్వాహకులు మధిర టౌన్ పోలీసుల నుంచి తప్పకుండా అనుమతులు పొందాలని ఎస్ హెచ్ ఓ డి.రమేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు గణేష్ విగ్రహ ఏర్పాటు చేసే నిర్వాహకులకు పోలీస్ ఇంటిమేషన్ సర్టిఫికెట్ తప్పనిసరిగా పొందాలన్నారు. వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాల్సిన నిర్వాహకులు ఆన్లైన్ ద్వారా ఇన్టిమేషన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గణేష్ మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, ప్రతిష్ఠాపన తేదీ, నిమజ్జనం తదితర వివరాలను దరఖాస్తులో నమోదు చేస్తూ నిర్వాహకుల పూర్తి వివరాలను మొబైల్ నంబర్‌ను తప్పనిసరిగా అందించాలన్నారు. పోలీస్ శాఖ సూచించే శాంతి భద్రతలు, ట్రాఫిక్ ఇతర నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఉత్సవ నిర్వాహకులు నిర్ణీత సమయంలో ఇన్టిమేషన్ దరఖాస్తు సమర్పించుకోవాలని సూచించారు. ప్రభుత్వ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలని, లేనిపక్షంలో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కోతుల బెడదకు చెక్..

## రెండోసారి పట్టివేతకు పంచాయతీ చర్యలు

**చంద్రుగొండ, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):**



చంద్రుగొండ మండల కేంద్రంలో కోతుల బెడద తీవ్రంగా ఉండడంతో వాటిని పట్టుకునేందుకు పంచాయతీ పాలకవర్గం రెండోసారి ప్రయత్నాలు ప్రారంభించింది. గతంలో చేపట్టిన ప్రయత్నం విఫలమైన నేపథ్యంలో సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి ఆధ్వర్యంలో శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో కోతుల పట్టివేతకు బోను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి సురేష్, ఉపసర్పంచ్ రామకృష్ణ, గ్రామస్తులు బోనును పరిశీలించారు. పట్టుబడిన కోతులను సమీప అటవీ ప్రాంతాల్లో వదిలిపెడతామని తెలిపారు. కోతుల పట్టివేతకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు సారేపల్లి శేఖర్, ఇమ్రాన్, నిమ్మగడ్డ శ్రీను, చాపలమడుగు లక్ష్మణ్, పారుపల్లి భాస్కరరావు, డియాల పుల్లయ్య, శెట్టిపల్లి కృష్ణయ్య, అన్వర్, చాపలమడుగు మనోహర్, షబ్బీర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.



## తురక కాశ కార్మికుల సంక్షేమానికి

## ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**చంద్రుగొండ, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):**
తురక కాశ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ప్రతి సంవత్సరం రూ. 1,000 కోట్ల ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని తురక కాశ సంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ బాద్ షా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం చంద్రుగొండ మండలంలో సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తరతరాలుగా తురక కాశ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వేలాది కుటుంబాలు ఆర్థిక, సామాజిక సమస్యలను ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ప్రభుత్వం సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రత్యేక నిధులు కేటాయించి, కార్పొరేషన్ ఏర్పాటు దిశగా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో మండల అధ్యక్షుడు సయ్యద్ హుసేన్, జిల్లా గౌరవ అధ్యక్షుడు సయ్యద్ జాన్ పాషా, యూత్ అధ్యక్షుడు సయ్యద్ కరిముల్లా, జిల్లా కార్యదర్శి సయ్యద్ పాషా, సైదా తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ గెలల దొంగతనాలకు చెక్!

- రైతులు, ఫ్యాక్టరీ యాజమాన్యాలు, కలెక్షన్ ఏజెంట్లు సమన్వయంతో పనిచేయాలి
- సీసీ కెమెరాలు, ఎఫ్-కోడ్ భద్రతపై పోలీసుల కీలక సూచనలు

**దమ్మపేట సెప్టెంబర్ 12 (జనంసాక్షి):**
దమ్మపేట మండలంలో ఇటీవల పామాయిల్ గెలల దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో వాటిని అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా రైతులు, పామాయిల్ ఫ్యాక్టరీల యాజమాన్యాలు, కలెక్షన్ ఏజెంట్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అశ్వారావుపేట సీఐ నాగరాజు రెడ్డి, దమ్మపేట ఎస్సై రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి దమ్మపేట, అశ్వారావుపేట ప్రాంతాలకు చెందిన పామాయిల్ ఫ్యాక్టరీల యాజమాన్య ప్రతినిధులు, పాకలగూడెం పామాయిల్ గెలల కలెక్షన్ ఏజెంట్ తదితరులు హాజరయ్యారు. పామాయిల్ గెలల దొంగతనాలను అరికట్టడంతో పాటు రైతులు పండించిన పంటకు భద్రత కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు విస్తృతంగా చర్చించారు.

**ఎఫ్-కోడ్ దుర్వినియోగాన్ని అరికట్టాలి**

ప్రతి రైతుకు సంబంధించిన ఎఫ్-కోడ్‌పై తగిన పరిమితి విధించి, దాని దుర్వినియోగానికి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులు సూచించారు. రైతులు తమ ఎఫ్-కోడ్



వివరాలను ఇతర వ్యక్తులతో పంచుకోకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. పామాయిల్ గెలల రవాణా జరిగే ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. అనుమానాస్పద వాహనాలు, వ్యక్తుల కదలికలను గుర్తించేందుకు నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని అధికారులు సూచించారు. రైతులు తమ పామాయిల్ తోటలు, పంటను నిరంతరం పర్యవేక్షించాలని పోలీసులు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పామాయిల్ గెలల లోడింగ్, అన్‌లోడింగ్ అనుమానాస్పదంగా జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. పామాయిల్ గెలలను ఫ్యాక్టరీలకు తరలించే సమయంలో నమ్మకమైన డ్రైవర్లను మాత్రమే నియమించుకోవాలని ఫ్యాక్టరీల యాజమాన్యాలు, కలెక్షన్ ఏజెంట్లకు సూచించారు. పంటను సురక్షితంగా ఫ్యాక్టరీలకు తరలించేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ పామాయిల్ గెలల దొంగతనాలను అరికట్టడం పోలీసుల ఒక్కరి బాధ్యత కాదని, రైతులు, ఫ్యాక్టరీల యాజమాన్యాలు, కలెక్షన్ ఏజెంట్లు, డ్రైవర్లు సమన్వయంతో పనిచేసినప్పుడే దొంగతనాలను సమర్థవంతంగా నియంత్రించగలమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీ.జీ.ఆయిల్‌ఫెడ్ తరఫున నాగబాబు, వెంకటేష్, శంకర్, కార్తీక్‌తో, పాకలగూడెం పామాయిల్ గెలల కలెక్షన్ ఏజెంట్ పద్మరాజు పాల్గొన్నారు.

# కడసారి చూపునకు కూడా నోచుకోని వృద్ధురాలు

### పిల్లలు రాలేని పరిస్థితి.. మానవత్వంతో ముందుకొచ్చిన ప్రెస్‌క్లబ్, పవన్ కళ్యాణ్ సేవా సమితి

అశ్వరావుపేట సెప్టెంబర్ 12 (జనం సాక్షి):
నవమాసాలు మోసి కంటికి రెప్పలా పెంచిన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలకే పరిమితం చేస్తున్న పరిస్థితులు సమాజంలో ఆందోళన కలిగిస్తున్నాయి. కనీసం జీవిత చరమాంకంలోనైనా ఆప్యాయత, ఆదరణ లభించాల్సిన వృద్ధులు. మరణించిన అనంతరం సైతం తమ వారిని చివరిసారిగా చూసుకోలేని దుస్థితికి చేరడం కలచివేస్తోంది. అశ్వారావుపేటలోని అమ్మ సేవా సదన్ వృద్ధాశ్రమంలో శుక్రవారం రాత్రి ఓ వృద్ధురాలు మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఆశ్రమ నిర్వాహకులు ఆమె పిల్లలకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అయితే తాము రాలేని పరిస్థితిలో ఉన్నామని, అంత్యక్రియలను ఆశ్రమ నిర్వాహకులే నిర్వహించాలని వారు తెలిపినట్లు నిర్వాహకులు వెల్లడించారు. దీంతో వృద్ధురాలి అంత్యక్రియలు నిర్వహించేందుకు అశ్వారావుపేట ప్రెస్ క్లబ్ అసోసియేషన్, పవన్ కళ్యాణ్ సేవా సమితి బాధ్యులకు సమాచారం అందించారు. స్పందించిన వారు మానవత్వంతో ముందుకొచ్చి వృద్ధురాలి అంతిమ సంస్కారాలను గౌరవప్రదంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షులు తిరుమలశెట్టి అప్పారావు, పవన్ కళ్యాణ్ సేవా సమితి అధ్యక్షులు దేగల రామచంద్రరావు, కురిశెట్టి నాగబాబు నాయుడు(వీ6 వెలుగు), ఎస్.కె.వలీ పాషా(ఐ న్యూస్), ఎం.డి.ముజాఫర్ ఖాన్(సాక్షి రూరల్), మాసాబత్తుల శ్రీను(స్వతంత్ర ఛానల్), మునీర్ పాషా(సూర్య), నక్క సత్యనారాయణ (నిఘా పత్రిక), కొట్టే శ్రీనివాసరావు(మీసాల శ్రీను), మంగదొడ్డి సాయి తదితరులు పాల్గొన్నారు. వృద్ధురాలి అంత్యక్రియల నిర్వహణలో స్మశాన వాటికలో పమిడి లక్ష్మణరావు, మానేపల్లి ఏసు సహకరించారు. మానవత్వమే నిజమైన బంధం కన్నవారు, కట్టుకున్నవారు దూరమైనా. చివరి సమయంలో ఓ మనిషికి అండగా నిలిచి అంతిమ సంస్కారాలు నిర్వహించడం ద్వారా సేవా సంస్థలు మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచాయి. వృద్ధులను వృద్ధాశ్రమాల్లో చేర్పించడం మాత్రమే కాకుండా, వారి చివరి దశలోనూ ఆత్మీయత, గౌరవం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ ఘటన మరోసారి గుర్తుచేస్తోంది. జీవితాంతం మన కోసం త్యాగం చేసిన



తల్లిదండ్రులకు కనీసం కడసారి చూపు, చివరి వీడ్కోలు కూడా అందించలేని పరిస్థితి రాకుండా ప్రతి కుటుంబం ఆలోచించాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొన్నారు.

### చాతిపై కత్తిపోట్లు.. చేతికి తీవ్ర గాయాలు

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

- రాత్రివేళ దుండగులు కత్తులతో దాడి చేసి హత్య చేసి ఉంటారని అనుమానాలు
- మర్కోడు-లొద్దిగూడెం మధ్య రోడ్డు పక్కన మృతదేహం గుర్తింపు
- కేసు నమోదు.. పూర్తిస్థాయి దర్యాప్తు చేపడతాం: సీఐ సత్యనారాయణ, ఎస్సై సోమేశ్వర్

**ఆళ్లపల్లి సెప్టెంబర్ 12 (జనంసాక్షి)**

మండల కేంద్రంలోని మర్కోడు లొద్దిగూడెం మధ్యలో రోడ్డు పక్కన గుర్తు తెలియని దుండగులు కత్తులతో దాడి చేసి పూనం రామ్ నారాయణను వయసు (40) సంవత్సరాలు హత్య చేసి ఉంటారని అనుమానిస్తున్నారు. గత నాలుగు సంవత్సరాల క్రితం లొద్దిగూడెంలో కొన్ని నెలలు ఉన్న తర్వాత ఇంటి నుండి పంపించామని కొమరం రవి తెలిపారు ఆ తర్వాత సుద్దరేవు గ్రామంలో మూడుసంవత్సరముల నుండి కొమరం రామయ్య నివాసంలో ఉంటూ జీవనం సాగిస్తున్నాడని దయ్యాల భూతాలు పట్టిన వారికి బాగోగులు చేస్తా డని





గ్రామంలోని పలువురు తెలిపారు ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని డెడ్ బాడీని కదిలించగా కత్తులతో దాడి చేసి చంపి ఉంటారని అనుమానంతో కేసు నమోదు చేసి పూర్తిస్థాయి దర్యాప్తు చేపడతామన్న సీఐ సత్యనారాయణ,ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై ముత్తినేని సోమేశ్వర్.

### ఏచూరి ఆశయాల సాధనే ఆయనకు నిజమైన నివాళి

**కల్లూరు సెప్టెంబర్ 12(జనంసాక్షి)**



సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శిగా, వామపక్ష ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన కామ్రేడ్ సీతారాం ఏచూరి రెండవ వర్ధంతి సందర్భంగా శనివారం కల్లూరులో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, సీతారాం ఏచూరి తన జీవితాంతం ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం నిరంతరం పోరాడారని అన్నారు. విద్యార్థి ఉద్యమం నుంచి జాతీయ స్థాయి రాజకీయాల వరకు ప్రజా సమస్యలపై ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన ఎప్పుడూ గళమెత్తారని తెలిపారు. సీతారాం ఏచూరి చూపిన మార్గంలో ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ డివిజన్ కార్యదర్శివర్గం సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావ్, ఐద్వా సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి, మండల కమిటీ సభ్యులు గంపల శ్రీనివాస్ రావు, నాయకులు తాళ్ల వెంకటేశ్వరరావు, కోట వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### స్టెమ్‌స్పార్క్ రెజోనెన్స్ స్కూల్, శ్రీనగర్‌లో వినాయకచవితి వేడుకలు

- పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా మట్టి గణపతుల విశిష్టతలను తెలియజేసిన రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్

**ఖమ్మం, (జనంసాక్షి) :**



స్థానిక శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్‌లో వినాయక చవితి పండుగ సందర్భంగా సకలాభీష్ట ప్రదాత అయిన వినాయకుని పుట్టిన రోజు వేడుక వినాయక చవితిని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ కొరకు మట్టి గణపతి విగ్రహాలను చిన్నారులు తమ చిన్ని చిన్ని చేతులతో తయారుచేసి, ఆ విగ్రహలకు పూజలు జరిపి అందరికీ ఉండ్రాళ్ళు, కుడుములు పంచారు. ఈ కార్యక్రమానికి స్కూల్ డైరెక్టర్స్ కొండా శ్రీధర్ రావు, కొండా కృష్ణవేణి పాల్గొని మట్టి గణపతుల విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు పాల్గొని మాట్లాడుతూ, వినాయక చవితి పండుగ విశిష్టతను తెలియజేసి ప్రకృతి శక్తులను పూజించే గొప్ప సంస్కృతి మన భారతీయ పండుగలలో ఉందంటూ పర్యావరణానికి హానికలిగించే ప్లాస్టర్ ఆఫ్ ఫారిస్‌తో తయారుచేసిన రంగుల విగ్రహాలను పూజించడం ద్వారా అందులోని హానికర రసాయనాలు భూమిని, నీటిని, గాలిని కలుషితం చేసి ఎన్నో మూగజీవులకు మరియు మానవాళికి ప్రాణ హాని చేస్తాయంటూ ప్రకృతి సహజసిద్ధమైన మట్టి గణపతులను పూజించి మనలను, మన భావితరాలను, అనేక జీవరాశులను కాపాడుకోవాలంటూ అది మన సామాజిక బాధ్యత అని తెలియజేసి అందరికి వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. పాఠశాల డైరెక్టర్ శ్రీమతి కృష్ణవేణి మాట్లాడుతూ గణాలకు అధిపతి, శబ్దాలకు జ్యేష్టరాజు, ప్రణవ స్వరూపుడు అయిన వినాయకుడిని పూజించవలసిన అవసరాన్ని, పండుగ ప్రాముఖ్యతను వివరించి సాంప్రదాయాలు మరుగున పడిపోతున్న ఈ రోజుల్లో తమ పాఠశాల విద్యార్థులు ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమనీ, మన సంస్కృతి సాంప్రదాయలు కాపాడటానికి విద్యార్థులకు ఇలాంటి వేడుకలు నిర్వహించడం ఎంతో ముఖ్యమని తెలిపి, అందరికి వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గోన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం



- ✧రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసుల్లో రాజీ పడవచ్చు..
- ✧జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ నాగరాజు
- ✧3 వ జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):**

రాజీ మార్గమే రాజ మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి, సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం. నాగరాజు తెలుపారు. జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 3వ జాతీయ లోక్ అదాలత్‌ను శనివారం ఖమ్మం న్యాయ సేవా సదన్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం. నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 15 లోక్ అదాలత్ బెంచ్‌ల ఏర్పాటు చేసినట్లు, ఇందులో ఖమ్మం హెడ్ క్వార్టర్ లో 9, సత్తుపల్లిలో 3, మధిరలో 3 బెంచ్ లు ఉన్నాయని అన్నారు. ప్రజలకు వేగంగా, సమర్థవంతంగా న్యాయం అందించేందుకు వీటిని ఏర్పాటుచేశామన్నారు. సివిల్ కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, మోటార్ వాహన ప్రమాద పరిహార కేసులు, బ్యాంక్ రికవరీ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ/వైవాహిక వివాదాలు, ప్రీ-లిటిగేషన్ కేసులు, వినియోగదారుల వివాదాలు, రాజీపడదగ్గ కేసులన్నీ లోక్ అదాలత్ లో పరిష్కారం అవుతాయన్నారు. ప్రాచీన కాలం నుంచే మన సంస్కృతిలో సామరస్య పరిష్కార వ్యవస్థలు ఉన్నాయని, లోక్ అదాలత్ అనేది వివాదాలను త్వరగా, తక్కువ ఖర్చుతో ముగించే సరళమైన మార్గమని తెలిపారు. కోర్టు ఫీజులు చెల్లించి ఉంటే వాటిని సంబంధిత పక్షాలకు తిరిగి చెల్లిస్తారని, లోక్ అదాలత్ ఇచ్చే తీర్పు సివిల్ కోర్టు డిక్రీతో సమానమైన చట్టబద్ధత కలిగి ఉంటుందని అన్నారు. లోక్ అదాలత్ ద్వారా సమయం, ధనం ఆదా అవుతుందని, కోర్టుల చుట్టూ తిరిగే శ్రమ తగ్గడమే కాకుండా, కక్షలు-కార్పణ్యాలు లేకుండా రెండు పక్షాలకూ విన్-విన్ ఫలితం లభిస్తుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ఇరుపక్షాల అంగీకారంతో తీర్పు వెలువడటం వల్ల మళ్లీ ఉన్నత కోర్టుల్లో అప్పీలు చేసుకునే అవసరం ఉండదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ అన్నారు. గతంలో నిర్వహించిన లోక్ అదాలత్‌లలో ఖమ్మం జిల్లా న్యాయశాఖ, పోలీసు విభాగం, న్యాయవాదుల సహకారంతో తెలంగాణ రాష్ట్రంలోనే 5వ ర్యాంకు సాధించిందని గుర్తుచేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ వంటి మెట్రోపాలిటన్ ప్రాంతాలతో పోటీపడి ఈ స్థాయిని సాధించడం అభినందనీయమని తెలిపారు.



కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, సమాజంలో వివాదాలను పరస్పర అవగాహన, ఒప్పందాల ద్వారా పరిష్కరించుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ అత్యంత ప్రాముఖ్యమైన వేదిక అని అన్నారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల బాధితులకు, వివాదంలో ఉన్న ఇరువర్గాలకు సమయం, డబ్బు ఆదా కావడంతో పాటు చట్టబద్ధమైన శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. చిన్న చిన్న వివాదాలను ఇరుపక్షాలు కూర్చుని మాట్లాడుకోవడం వల్ల న్యాయస్థానాలపై కేసుల భారం తగ్గుతుందని తెలిపారు. పోలీసు శాఖ, బార్ కౌన్సిల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, న్యాయధికారులు సమన్వయంతో పనిచేసి లోక్ అదాలత్ ద్వారా గరిష్ట సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా చూడాలని అన్నారు. గత లోక్ అదాలత్‌లో దాదాపు 5,800 కేసులు పరిష్కారం కాగా, ప్రస్తుతం 7,800 కేసులు సిద్ధంగా ఉన్నాయని, ఈ సంఖ్యను 10 వేలకు దాటించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ వివాదాలను స్నేహపూర్వక వాతావరణంలో పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ లో పరిష్కారం అయిన కేసులకు సంబంధించి చెక్కులను ప్రధాన న్యాయమూర్తి అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కోర్ట్ న్యాయమూర్తి వీ. శీనయ్య, ఎస్సీ, ఎస్టీ కోర్ట్ న్యాయమూర్తి పి.పి. కృష్ణార్జున్, కుటుంబ న్యాయస్థానం న్యాయమూర్తి మహేష్ నాథ్, బార్ కౌన్సిల్ సభ్యులు ఎం. శ్రీనివాస రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు యడ్లపల్లి రమేష్, జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి దేవీ మానస, న్యాయమూర్తులు కల్పన, శివరంజని, మురళీమోహన్, జ్యోతిర్మయి, రజని, బిందుప్రియ, ప్రవీణ్, నాగలక్ష్మి, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ప్యానెల్ అడ్వకేట్లు, వివిధ శాఖల అధికారులు, బ్యాంకింగ్/ఇన్సూరెన్స్ ప్రతినిధులు, పాల్గొన్నారు.

